# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 25 మే 2026 | సంపుటి: 22 | సంచిక: 236 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## అడ్లూరి.. దశమారుతున్న ధర్మపురి



12

సంక్షేమమే లక్ష్యంగా... ప్రజాపాలనే అజెండాగా...

నినాదం అంత:కరణశుద్ధి.. యుద్ధంలా అభివృద్ధి

# ఎల్అండ్‌టీ గెస్ట్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం

## ఎగిసిపడిన మంటలు

### వ్యవసాయ వ్యర్థాలు తగులబెట్టడంతో ప్రమాదం?

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్ పల్లి (మేడిగడ్డ) గ్రామ సమీపంలో గల ప్రసిద్ధ ఎల్అండ్‌టీ గెస్ట్ హౌస్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మధ్యాహ్నం సుమారు 3:00 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా చెలరేగిన మంటలు గెస్ట్ హౌస్ నలు మూలలా వ్యాపించడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. కాగా సమీప పొలాల్లో రైతులు వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. - భూపాలపల్లి ప్రతినిధి, మే 24(నినాదం)

### సకాలంలో స్పందించడంతో తప్పిన పెను ప్రమాదం

స్థానికులు మరియు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. అంబట్ పల్లి గ్రామ శివారులోని వరి పొలాల్లో పంట కోతల అనంతరం మిగిలిన దుబ్బలు, గడ్డి వంటి వ్యవసాయ వ్యర్థాలను కొందరు రైతులు తగులబెట్టారు. అయితే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, దానికి తోడు ఈదురుగాలులు తోడవడంతో పొలాల్లో రాజుకున్న మంటలు ఒక్కసారిగా అదుపు తప్పాయి. క్షణాల వ్యవధిలోనే ఈ మంటలు పక్కనే ఉన్న ఎల్అండ్‌టీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలోకి చొరబడ్డాయి. మంటలు గెస్ట్ హౌస్ ఆవరణలోని ఎండిన గడ్డి, చెట్లకు అంటుకుని వేగంగా భవనం వైపు దూసుకువచ్చాయి. దట్టమైన పొగలు, మంటలు ఎగిసిపడటాన్ని గమనించిన గెస్ట్ హౌస్ సిబ్బంది, అక్కడున్న వారు తక్షణమే ...మిగతా 2లో



## దండకారణ్యంలో ఆయుధ తయారీ కేంద్రం?

### భారీ ఎత్తున సామగ్రిని స్వాధీనం చేసుకున్న పోలీసులు



మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలోని దండకారణ్యంలో మావోయిస్టులు ఏర్పాటు చేసుకున్న ఆయుధ తయారీ కేంద్రాన్ని పోలీస్ బలగాలు గుర్తించాయి. ఇటీవలి కాలంలో మావోయిస్టు అగ్రనేతలతో పాటు సభ్యులు సైతం పెద్ద ఎత్తున పోలీసుల ఎదుట లొంగిపోగా మరికొందరు వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలో పోలీసు బలగాలు మావోయిస్టుల డంప్‌లను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

దండకారణ్య ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాలు అంతరించిపోయినా అడవుల్లో ఏర్పాటు చేసిన డంపులు మాత్రం అలాగే ఉండిపోయినట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అటవీ ప్రాంతంలో ఆదివారం ఓ భారీ డంప్‌ను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఎస్పీ ఎం రమేష్, అడిషనల్ ఎస్పీలు కార్తీక్ మధిర, గోకుల్ రాజ్ జిల నేతృత్వంలో బీడీడీఎస్‌కు చెందిన ఆరు బృందాలు, మరో రెండు పోలీసు టీమ్స్ సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగించాయి. ఇటీవల జనజీవనంలో కలిసిన మావోయిస్టు ...మిగతా 2లో

## పాకిస్థాన్‌లో రైలుపై ఆత్మాహుతి దాడి.. 24 మంది మృతి

2



## ప్రధాని పర్యటనలో భద్రతా లోపం

### ఆరుగురు పోలీసుల సస్పెన్షన్

బెంగళూరు, మే 24 (నినాదం):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా బెంగళూరు శివార్లలో జిలెటిన్ స్టిక్స్ కనిపించడం ఇటీవల సంచలనమైంది. ప్రధాని పర్యటనలో భద్రతా లోపానికి సంబంధించి తాజాగా ఆరుగురు పోలీసులను సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే కారణంగా బెంగళూరు సౌత్ జిల్లా ఎస్పీ ఆర్.శ్రీనివాస గౌడ ఆదేశాలతో ఒక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఒక అసిస్టెంట్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, నలుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసారు. శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ 45వ వార్షికోత్సవం, ఆ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ 70వ పుట్టినరోజు కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రయాణించిన మార్గానికి ...మిగతా 2లో



## మొక్కజొన్న కొనుగోళ్లు షురూ..

### భారీ నిధులు కేటాయించిన ప్రభుత్వం!

రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల

పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

- హైదరాబాద్, మే 24 (నినాదం)



2

## ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ సర్కారు కుట్ర

### అందుకే వ్యవసాయ మోటార్లకు మీటర్లు

మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రీపెయిడ్ మీటర్లు పెడతారని వ్యాఖ్య

గతంలో కేసీఆర్ ఒప్పుకోని పనిని కాంగ్రెస్ చేస్తోందని విమర్శ





తెలంగాణలో రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయాలనే ఏకైక ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రీపెయిడ్ మీటర్ల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

2

- హైదరాబాద్, మే 24 (నినాదం)



## తిరుమలలో భారీ రద్దీ

శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 30 గంటల సమయం

నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు

శనివారం 97 వేల మంది స్వామివారి దర్శనం

తిరుమల, మే 24 (నినాదం)

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో విపరీతమైన రద్దీ నెలకొంది. శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. యాత్రికుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూలైన్లు బయటకు ఏకంగా బాట గంగమ్మ ఆలయం వరకు ...మిగతా 2లో

## త్రివేణి సంగమం... భక్త జన సందోహం

### పుష్కర స్నానాలకు పోటెత్తిన భక్తులు

సరస్వతి నది అంత్య పుష్కరాలను పురస్కరించుకొని త్రివేణి సంఘమంకు భక్తుల ప్రవాహం భారీగా పెరిగింది. ఆదివారం సెలవురోజు కావడంతో నాలుగవ రోజు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఛత్తీస్ గఢ్, కర్ణాటక నుంచి భక్తులు కాళేశ్వరానికి పోటెత్తారు.

భూపాలపల్లి ప్రతినిధి, మే 24(నినాదం):



తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు రద్దీ

కిక్కిరిసిన క్యూలైన్లు.. ఆలయాల్లో దర్శనాలు

ప్రముఖుల స్నానాలు, ఆలయంలో పూజలు

ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక ప్రదర్శనలు

5

## ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కేసులను తక్షణమే ఎత్తివేయండి

ఏపీ సర్కారుకు హరీశ్‌రావు డిమాండ్



2

## కీవ్‌పై.. 'ఒరెష్నిక్' హైపర్ సోనిక్ క్షిపణితో రష్యా దాడి!

2



ఉక్రెయిన్ రాజధాని కీవ్ రీజియన్‌పై డ్రోన్లు, క్షిపణితో రష్యా మరోసారి విరుచుకుపడింది. బిలా సెర్క్వా నగరంపై ఆదివారం ఉదయం జరిపిన దాడిలో ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. –మాస్కో (నినాదం)

## ఉత్తర కన్నడ జిల్లాలో ఘోరం

### నదిలో మునిగి ఒకే కుటుంబంలోని 8 మంది మృతి

వెంకటాపుర నదిలో ఒక్కసారిగా నీటి మట్టం పెరగడమే కారణం



కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లా భట్కల సమీపంలోని తత్తెహక్కలు నదిలో నత్తగుల్లల సేకరణ కోసం దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈక్రమంలో 8 మంది మృత దేహాలను వెలికితీశారు.

- బెంగళూరు, మే 24 (నినాదం)

2

# అమెరికాతో శాంతి ఒప్పందం

### ఒప్పందానికి ఓకే- కానీ షరతులు వర్తిస్తాయ్!

### శుద్ధి చేసిన యురేనియం అప్పగించేందుకు ఇరాన్ సిద్ధం!

### త్వరలోనే అధికారికంగా ప్రకటన!

అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలను ముగించే దిశగా కీలక ముందడుగు పడినట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి టెహ్రాన్ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది.

అయితే తమ ఓడరేవుల ముట్టడిని ఎత్తివేయడంతోపాటు విదేశాల్లో స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. శాంతి ఒప్పందానికి సంబంధించిన ముసాయిదా దాదాపు ఖరారైందని త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు.

- న్యూయార్క్, మే 24 (నినాదం)

2



## ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ సర్కారు కుట్ర



శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో వ్యవసాయ కనెక్షన్లతో పాటు అన్ని గృహ కనెక్షన్లకూ ప్రీపెయిడ్ మీటర్లు బిగించాలని నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాబోయే మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లలోని పాత మీటర్లను తొలగించి, వాటి స్థానంలో ఈ కొత్త ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు చేయాలని చూస్తున్నారని తెలిపారు. గతంలో ప్రధాని మోదీ ఎంత ఒత్తిడి తెచ్చినా, రూ. 30,000 కోట్ల రుణం నిలిపివేసినా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మీటర్లు పెట్టడానికి అంగీకరించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే మీటర్లు బిగించాలని నిర్ణయించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ రద్దు అవుతుందని, మోటార్లకు మీటర్లు వస్తాయని తాము హెచ్చరించిన విషయం ఇప్పుడు నిజమవుతోందని అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించకముందే, ఇళ్లకు ప్రీపెయిడ్ మీటర్లు రాకముందే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అరాచకాలతో పాలన సాగిస్తోందని, ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు.

### కీవ్‌పై.. 'ఒరెష్నిక్' హైపర్ సోనిక్

## క్షిపణితో రష్యా దాడి!

దాడి కారణంగా నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, నివాస సముదాయాలు, పాఠశాలలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గడిచిన నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధంలో ఈ ఆయుధాన్ని ఉపయోగించడం ఇది మూడోసారి మాత్రమే కావడం గమనార్హం. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా మండిపడ్డారు. సాధారణ పౌరులే లక్ష్యంగా రష్యా భారీ డ్రోన్, క్షిపణి దాడులకు తెగబడిందని.. అందులో శక్తిమంతమైన హైపర్ సోనిక్ 'ఒరెష్నిక్' క్షిపణులను ప్రయోగిస్తోందని ఆరోపించారు. అయితే, దీనిపై ఇప్పటి వరకు రష్యా స్పందించలేదు.

**ఏమిటీ ఒరెష్నిక్ క్షిపణి..?**

ఒరెష్నిక్ అనేది హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి. రష్యా అత్యాధునిక క్షిపణుల్లో ఒకటైన ఈ మిస్సైల్.. గంటకు 13,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించ గలదు. అంటే ధ్వని వేగం కంటే 10 రెట్లు వేగంగా దూసుకెళ్తుంది. ఈ క్షిపణి అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు. యూరప్‌లోని అన్ని దేశాలు ఈ క్షిపణి పరిధిలోకి వస్తాయని , దీన్ని అడ్డుకునే సామర్థ్యం గల ఆయుధమేదీ లేదని రష్యా గతంలో ప్రకటించింది. తొలిసారిగా దీనిని 2024 నవంబరులో ఉక్రెయిన్ నగరమైన డినిప్రోలోని ఓ ఫ్యాక్టరీ మీద రష్యా ప్రయోగించింది. అప్పట్లో అది అభివృద్ధి దశలోనే ఉంది. ఇటీవలే దీన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు సమాచారం. ఉక్రెయిన్‌లోని పశ్చిమ లీవ్ ప్రాంతంలో రష్యా రెండోసారి ఈ క్షిపణి ఉపయోగించగా.. తాజాగా కీవ్ రీజియన్‌పై మూడోసారి ప్రయోగించింది.

## దండకారణ్యంలో ఆయుధ తయారీ కేంద్రం?

**మొదటి పేజీ తరువాయి**

పార్టీ కేడర్ విచారణలో డంపుల గుట్టు బయటపడటంతో గడ్చిరోలి పోలీసులు రంగంలోకి దిగి డంప్ ను గుర్తించారు. జిల్లాలోని పోమ్కెన్ బినగుండకు ఉత్తర అటవీ ప్రాంతంలో ఈ డంప్ ను గుర్తించగా అందులో ఒక లేత్ మిషన్, బిజీఎల్ పైపులు, 12 బోర్ పైపు, ఇన్వర్టర్, జనరేటర్, బ్యాటరీ, గ్రైండింగ్, డ్రిల్లింగ్ మిషన్, జిగ్సా సా మిషన్, ప్రెషర్ పంప్, సోలార్ ప్యానెల్, 20 అడుగుల ఫుట్ వాల్ పైప్ తదితర సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయుధాలను తయారు చేసేందుకు మావోయిస్టులు ఈ సామాగ్రిని సేకరించినట్టుగా పోలీసుల విచారణలో తేలింది. అలాగే అడవుల్లో పోలీసులను, బలగాలను మట్టుబెట్టేందుకు నక్సల్స్ మందుపాతరలు అమర్చి ఉంటారని వాటిని గుర్తించాలన్న లక్ష్యంతో మహారాష్ట్ర, చత్తీస్ గడ్ రాష్ట్రాలకు చెందిన అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. భవిష్యత్తులో అటవీ ప్రాంతాల్లో సంచరించినప్పుడు మందు గుండు పేలితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున ఇప్పుడే వాటిని నిర్వీర్యం చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే మావోయిస్ట్ పార్టీ ఏర్పాటు చేసుకున్న ఆయుధ కర్మాగారాలు కూడా బయటపడుతుండడం గమనార్హం.

## తిరుమలలో భారీ రద్దీ

**మొదటి పేజీ తరువాయి**



పొడిగించారు. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 30 గంటల సమయం పడుతున్న ట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు, వారాంతం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు తరలివచ్చారు. రద్దీ తీవ్రతకు అనుగుణంగా టీటీడీ అధికారులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్నవారికి తాగునీరు, అల్పాహారం వంటివి అందిస్తున్నారు. టీటీడీ గణాంకాల ప్రకారం, నిన్న మే 23వ తేదీ శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 97,561 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 57,780 మంది యాత్రికులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే రోజున శ్రీవారి హుండీకి రూ. 3.76 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.



బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా (హైదరాబాద్ సెంట్రల్) కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో మోత రోహిత్ ముధిరాజ్ నేతృత్వం లో కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. ఈ కార్యక్రమములో దాసరి రాజ్ కుమార్ జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిసిసి ప్రధాన కార్యదర్శి షా మహమ్మద్ ఆరిఫ్, సుభాష్ లడ్డు, డీసీసీ కార్యదర్శి ముంద్రాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ప్రతినిధి, మే24 (నినాదం)

### ఎల్అండ్‌టీ గెస్ట్ హౌస్‌లో

## భారీ అగ్నిప్రమాదం

**మొదటి పేజీ తరువాయి**

అప్రమత్తమై భవనం వెలుపలికి పరుగులు తీశారు. దీంతో త్రుటిలో ప్రాణనష్టం తప్పినట్లయింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఫైర్ సిబ్బంది స్థానికులతో కలిసి మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. గెస్ట్ హౌస్ చుట్టూ మంటలు వ్యాపించకుండా ఉండేందుకు నివారణ చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో గెస్ట్ హౌస్ ప్రాంగణంలోని కొంత భాగం, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

## ప్రధాని పర్యటనలో భద్రతా లోపం

**మొదటి పేజీ తరువాయి**

సమీపంలో పలు పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడం సంచలనమైంది. రెండు జిలెటిన్ స్టిక్స్‌లు, ఆరు ఇన్‌సెన్స్ స్టిక్‌లు, ఒక అగ్గిపెట్టె, సెల్‌ఫోన్ టేపులు, బ్యాటరీ ప్యాక్, వైర్లు, ఒక సర్క్యూట్ బోర్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాని పర్యటనకు సుమారు గంటన్నర ముందు ఈ పేలుడు పదార్థాలు కనిపించాయి. ఈ ఘటనపై పేలుడు పదార్థాల చట్టంలోని పలు సెక్షన్ల కింద బెంగళూరు సౌత్ జిల్లా కగ్గలిపుర పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై ఇంతవరకూ పోలీసులు ఎలాంటి అరెస్టులు చేయలేదు. దర్యాప్తునకు సహకరించేందుకు ఢిల్లీ నుంచి ఎన్ఐఏ టీమ్‌ను కూడా రప్పించారు.

# పాకిస్థాన్‌లో రైలుపై ఆత్మాహుతి దాడి.. 24 మంది మృతి



**కరాచీ, (నినాదం) :** పాకిస్థాన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌కు అనుబంధంగా ఉన్న షటిల్ ప్యాసింజర్ రైలుపై ఆత్మాహుతిదాడి చోటుచేసుకుంది. క్వెట్టా ప్రాంతంలోని చమన్ ఫాటక్ రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం ఉదయం 8.00 గంటల సమయంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోగా.. 80మందికి పైగా గాయపడ్డారు. ఆర్మీ జవాన్లు, వారి కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న రైలు స్టేషన్ సమీపంలోని సిగ్నల్ దాటుతుండగా.. పేలుడు పదార్థాలతో ఉన్న వాహనం రైలు బోగీని ఢీకొట్టినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పేలుడు సంభవించిందన్నారు. మృతుల్లో ఎక్కువమంది సైనికులే ఉన్నారన్నారు. పేలుడు దాటికి రైలు పాక్షికంగా దెబ్బతిందని.. 10కి పైగా వాహనాలు దగ్ధమయ్యాయని తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో పేలుడు చోటుచేసుకోవడంతో రైళ్ల రాకపోకల్లో అంతరాయం కలిగినట్లు అధికారులు వెల్లడించారు. క్వెట్టా నుంచి పెషావర్ వెళ్లే జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను స్టేషన్‌లో నిలిపివేసినట్లు తెలిపారు. పేలుడు తీవ్రతకు జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీకి మంటలు అంటుకొన్నట్లు కూడా వార్తలు వెలువడ్డాయి. పేలుడు జరిగిన ప్రాంతానికి సమీపంలో ప్రజలు గుమిగూడవద్దని పాక్ హోం మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే స్టేషన్ సమీపంలో పేలుడు ఘటన తమ పనేనని బలోచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. క్వెట్టా కంటోన్మెంట్ నుంచి పాక్ దళాల సిబ్బందిని తీసుకువెళ్తున్న రైలును లక్ష్యంగా చేసుకున్నామని బలోచ్ ఆర్మీ ప్రతినిధి జీయాండ్ బలోచ్ వెల్లడించారు. బలోచ్ ఆర్మీలోని మహిళా షైనాజ్ బలోచ్ ఓ వీడియోలో మాట్లాడుతూ.. పాక్ నేతలు తమ ప్రజలను అణచివేస్తున్నారని అన్నారు. తమ సంస్కృతి, గుర్తింపు, హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. అణచివేతకు గురైన ప్రతి బలోచ్ బిడ్డ తన మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని ఆమె పేర్కొన్నారు. జాఫర్ ఎక్స్‌ప్రెస్‌కు కొన్నేళ్లుగా ముప్పు పొంచిఉంది. బలోచ్ రెబల్స్, తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) గ్రూప్ ఈ రైలును పలుమార్లు లక్ష్యంగా చేసుకొన్నాయి. దీనికి చాలా వ్యూహాత్మక కారణాలున్నాయి. ఈ రైల్లో తరచూ సైనిక దళాలను క్వెట్టా నుంచి పంజాబ్‌కు తరలిస్తుంటారు. దీంతో మిలిటెంట్ గ్రూప్‌లకు ఇది హాట్ టార్గెట్‌గా మారింది. 2018, 2023లో పలుమార్లు దీనిని లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారు. తాజాగా కూడా సైనిక కుటుంబాలు ప్రయాణిస్తుండగానే దాడి చోటు చేసుకొంది. 2018లో పంజాబ్ వెళుతున్న రైలుకు అత్యంత సమీపంలో రెండు బాంబులు పేలాయి. బలోచ్ రెబల్స్ రిమోట్ కంట్రోల్ సాయంతో ఈ దాడికి పాల్పడ్డారు. నాడు ప్రమాదం నుంచి ఇది బయటపడింది. 2023 జనవరి 19న రైల్లో బాంబుపేలి 13 మంది గాయపడ్డారు. క్వెట్టాకు 150 కిలోమీటర్ల దూరంలోని బొలాన్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. నెల రోజుల తర్వాత అదే రైలు క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతుండగా బాంబుపేలుడు జరిగింది. దీనిలో ఒకరు మరణించారు. ఇక 2024లో క్వెట్టా రైల్వేస్టేషన్‌లో పేలుడు జరిగి 26మంది ప్రాణాలు కోల్పోయారు. 2025లో కూడా పాక్‌లోని బొలన్ జిల్లాలో హైజాక్‌కు గురైన జాఫర్ ఎక్స్‌ప్రెస్ నుంచి వందల మంది బందీలను భద్రతా దళాలు సురక్షితంగా కాపాడాయి.

# ఉత్తర కన్నడ జిల్లాలో ఘోరం

మృతులందరినీ భట్కల తాలూకా సిరాలి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం (ఎక్స్?గ్రేషియా) ప్రకటించారు. "ఉత్తర కన్నడ జిల్లాలోని నదీతీర ప్రాంత ప్రజలు సీజనల్?గా ఇలా గుల్లలు సేకరిస్తుంటారు. అదే విధంగా శిరాలీ గ్రామానికి చెందిన సుమారు 14 మంది నత్తగుల్లల (కప్పగుల్లలు) సేకరణ కోసం నదిలోకి దిగారు. అయితే వారు నీటి మట్టాన్ని సరిగ్గా అంచనా వేయకుండా నదిలో లోతైన ప్రాంతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగడంతో ఒకరిద్దరు కొట్టుకుపోయారు. దీనితో వారికి రక్షించేందుకు మరికొందరు నదిలోకి దూకారు. కానీ వారు కూడా బలమైన నీటి ప్రవాహంలో చిక్కుకుపోయారు. ఇప్పటి వరకు 8 మంది మృతదేహాలను వెలికితీశాం. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి" అని పోలీసులు తెలిపారు.

**మృతుల వివరాలు**

మృతులను ఉమేశ్ మంజునాథ్? నాయక్? (40), లక్ష్మి మహాదేవ్ నాయక్ (42), లక్ష్మి జట్టప్ప నాయక్? (30), లక్ష్మి అప్పన్న నాయక్ (60), లక్ష్మి శివరామ్? నాయక్? (49), జ్యోతి మస్తమ్మ నాయక్? (34), మాలతి నాయక్? (38), మస్తమ్మ నాయక్? (60)గా గుర్తించారు. ఇక నీటి ప్రవాహంలో చిక్కుకున్న నాగరత్న, మహాదేవిలను రక్షించి, వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. రెస్క్యూ సిబ్బంది, పోలీసు బృందాలు, స్థానికులు నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన 8 మంది చనిపోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

**ప్రమాదానికి గల కారణాలు ఏంటి?**

ఈ ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా నదిలో ప్రవాహ ఉద్ధృతి ఒక్కసారిగా పెరిగిందని, గుల్లలను సేకరిస్తూ నదిలోని లోతైన ప్రాంతాల్లోకి వెళ్లిన పలువురు ఈ ప్రవాహంలో చిక్కుకొని కొట్టుకొనిపోయారని పోలీసులు పేర్కొన్నారు. "చేపల వేటలాగే, నత్తగుల్లలు సేకరణ అనేది కొందరికి జీవనోపాధి కల్పించే ఒక వృత్తిగా ఉంది. మునిగిపోయిన వారిలో చాలా మందికి ఈ పనిలో మంచి అనుభవం ఉంది. వారిలో చాలా మందికి ఈత కూడా వచ్చు. అందుకే ప్రమాదానికి గల కారణాలపై ఇంకా నిర్ధరించాల్సి ఉంది" అని పోలీసులు తెలిపారు.

**ప్రభుత్వ సాయం ప్రకటన**

ఈ ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "అత్యంత విషాదకరమైన, బాధాకరమైన ఘటన ఇది. దీని గురించి తెలిసిన తర్వాత తీవ్ర మానసిక వేదనకు గురయ్యాను. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. మానవతా దృక్పథంతో ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున పరిహారం అందిస్తాం. ఇక గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వారు క్షేమంగా తిరిగి రావాలని దేవుడిని ప్రార్థిద్దాం" అని అన్నారు. మరోవైపు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్? కూడా ఈ ఘోర ప్రమాదంపై స్పందించారు. బాధిత కుటుంబాలకు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అలాగే ప్రతిపక్ష నేత ఆర్?.అశోక కూడా మృతుల కుటుంబాలకు తన సానుభూతి తెలియజేశారు.

### ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కేసులను

## తక్షణమే ఎత్తివేయండి

**ఏపీ సర్కారుకు హరీశ్‌రావు డిమాండ్**



**హైదరాబాద్, మే 24 (నినాదం):** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన, కూటమి ప్రభుత్వంపైన ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కే నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపాయి. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్లు, జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్‌కు అమిత్ షా చెప్పినట్లు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు కూడా చేశారు. దాంతో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్.. తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే హరీశ్ రావు చేసిన ఈ పోస్టుపై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో చూడాలి.

## మొక్కజొన్న కొనుగోళ్లు షురూ..



మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# అమెరికాతో శాంతి ఒప్పందం

పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముగింపు పలికేం దుకు, తమ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేని యంను వదులు కునేందుకు ఎట్టకేలకు ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిందని న్యూ యార్క్ టైమ్స్ సంచలన కథనం ప్రచురించింది. బహుళ అణ్వాయుధాల తయారీకి ఉపయో గించే యురేనియం నిల్వలను అప్పగింత అంశ మే ఇప్పటి వరకు ఇరుదేశాల చర్చల్లో పెద్ద అడ్డంకిగా నిలిచింది. ఈ నిల్వలను అణుధూ ళిగా అభివర్ణిస్తు న్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకుండా అడ్డుకోవడమే తమ లక్ష్యమన్నారు. యురేని యాన్ని వదులుకునే విషయ మై వెనక్కితగ్గక పోతే మళ్లీ దాడులు తప్పవన్న అగ్రరాజ్యం హెచ్చరికలతో టెహ్రాన్ పట్టువిడుపు లకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐతే యురేనియం నిల్వలను ఏం చేయాలనే విషయమై మున్ముందు మరిన్ని చర్చలు జరగనున్నాయి. అంతకు ముందు అమెరికాతో యుద్ధాన్ని ముగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. శాంతి ఒప్పందంపై చర్చలు సానుకూ లంగా సాగుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై ఇరాన్ ఈ మేరకు స్పందించింది. తమపై బలవంతంగా రుద్దిన యుద్ధా నికి ముగింపు పలకడమే ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యమని ఇరాన్ విదేశాంగ శాఖ అధికారప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతం గా ముగించేం దుకు అమెరికాతో అవగాహనా ఒప్పందాన్ని చేసుకునే పనిలో ఉన్నట్లు వెల్లడించారు. లెబనాన్‌తోసహా అన్ని యుద్ధాలను పూర్తిగా ముగించడంపైనే చర్చలు జరుగుతున్నట్లు చెప్పారు. మొదట ప్రాథమిక ఒప్పందం చేసుకొని ఆ తర్వాత 60 రోజుల్లో తుది ఒప్పందానికి వస్తామని ఇరాన్ వివ రించింది. ముఖ్యంగా తమ ఓడరేవుల ముట్టడిని ఎత్తివేయాలని, విదేశాల్లో స్తంభింపజేసిన తమ ఆస్తుల ను విడుదల చేయాలనే రెండు ప్రధాన డిమాండ్లను అమెరికా ముందుంచినట్లు బఘాయ్ పేర్కొన్నారు. శాంతి చర్చల్లో అణు అంశంపై చర్చలు జరగడం లేదని, రానున్న మూడు, నాలుగు రోజుల్లో ఈ ఒప్పం దంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. శాంతి ఒప్పం దానికి సంబంధించి చాలా వరకు చర్చలు పూర్తయ్యా యని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇజ్రాయెల్‌తో సహా ఆప్రాంతం లోని తమ మిత్రదే శాలతో ఫోన్‌లో చర్చలు జరిపి నట్లు ట్రంప్ ట్రూత్ సోషల్ ద్వారా వెల్ల డించారు. ఒప్పందా నికి సంబంధించిన తుది చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తామన్నారు. ఐతే ఆ ప్రకటన ఎప్పుడు వస్తుందనే నిర్దిష్టమైన సమయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇరాన్ దగ్గర ఎంత యురేనియం ఉంది? అంతర్జా తీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) ప్రకారం, ఇరాన్ వద్ద ప్రస్తుతం దాదాపు 400 కిలోగ్రాముల యురేని యం ఉంది. ఇది 60 శాతం స్వచ్ఛమై న శుద్ధిచేసిన యురేనియం. ఇది ఆయుధాల తయారీకి అవసరమైన స్థాయికి చా లా దగ్గరగా ఉంది. ఈ నిల్వలను మరింత శుద్ధిచేసి, చాలా అణుబాంబుల తయారీకి ఉపయోగపడే పదా ర్థాన్ని ఇరాన్ తయారు చేసే అవకాశం ఉందని ఇజ్రా యెల్ అధికారులు పదేపదే ఆరోపిస్తున్నారు. అదే ఇరాన్?-అమెరికా శాంతి చర్చల్లో ప్రధాన అడ్డంకిగా మారింది.

**అలా చేయకుంటే మళ్లీ ఎటాక్!**

కాగా, 'యురేనియం నిల్వల అంశాన్ని శాంతి చర్చల తదుపరి దశకు వాయిదా వేయాలని ఇరాన్? ప్రతినిధులు పట్టుబట్టినట్లు తెలుస్తోంది. అయితే ప్రాథమిక ఒప్పందంలోనే టెహ్రాన్? ఈ శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడం గురించి తన నిబద్ధతను చాటుకోవాలని అమెరికా స్పష్టం చేసింది. అలా చేయకుంటే, శాంచి చర్చలు విఫలం కావడమే కాకుండా, తిరిగి సైనిక చర్యలు ప్రారంభమయ్యే ప్రమాదముందని హెచ్చరించింది' అని అమెరికన్ అధికారులు తెలిపినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

**ఎటాక్ చేయడానికి యూఎస్ వ్యూహం!**

మరోవైపు, ఇరాన్ యురేనియం నిల్వలను లక్ష్యంగా చేసుకోవడానికి అమెరికా సైనిక వ్యూహకర్తలు ఇటీవల ప్రణాళికలు వేసినట్లు ఎన్?వైటీ నివేదిక పేర్కొంది. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వల్లో ఎక్కువ భాగం ఇస్ఫహాన్ అణుకేంద్రంలో భూగర్భంలో భద్రపరిచినట్లు భావిస్తున్నారు. అందుకే ఆ సైట్?పై గతేడాది అమెరికా టోమహాక్ క్షిపణులతో దాడి చేసింది. భూగర్భంలో దాచిన నిల్వలను ధ్వంసం చేయడానికి బంకర్?-బస్టింగ్? బాంబులను ప్రయోగించిందనే వార్తలు వచ్చాయి. ఒకానొక దశలో సదరు యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడానికి ట్రంప్? ఇజ్రాయెల్??-అమెరికా కలిసి ఉమ్మడి కమాండో ఆపరేషన్? చేపట్టాలనే యోచన కూడా చేశారని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. అయితే ఇందులో ప్రమాదం చాలా ఎక్కువగా ఉండడంతో ఆ ఆపరేషన్?కు అనుమతి లభించలేదని వెల్లడించింది.

# ఉద్యమ కారులందరికీ న్యాయం జరగాలి

**జూన్ నెలలో సిద్దిపేట జిల్లా తెలంగాణ ఉద్యమ కారులతో మహాసభ నిర్వహించాలని నిర్ణయం**





**సిద్దిపేట ప్రతినిధి, మే 24(నినాదం):** సిద్దిపేట జిల్లా లో, ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో పాల్గొని త్యాగలు చేసిన ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను, ఉద్యమంలో భాగస్వాములైన ఎస్సీ ఎస్టీ , బీసీ , ఓబీసీ , మైనారిటీ, ఓసి కులాలకు చెందిన ఉద్యమకారులను,విజర్నలిస్టులను,సాంస్కృతిక ఉద్యమంలో భాగస్వాములు అయిన కవులను, రచయితలను, కళాకారులను, మేధావులను,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారిని,విద్యార్థులను, ప్రజాసంఘాలవారిని, వివిధ రాజకీయ పార్టీల ద్వారా ఉద్యమం లో భాగస్వాములైన తెలంగాణ ఉద్యమ కారులను పారదర్శకంగా గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల సంఘం తీర్మానించింది. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. టీజేఏసీ చైర్మన్ జీ . పాపయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, టీ టీ ఎఫ్ అధ్యక్షులు సత్తయ్య, టీయూడబ్ల్యూజే ( ఐజేయు) జిల్లా అధ్యక్షులు కె.రంగాచార్య, డి బిఎఫ్ రాష్ట్ర నాయకులు పి. శంకర్, గొల్ల, కుర్మ, యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు పోచబోయిన శ్రీహరి యాదవ్, ఉద్యమకారుల సంఘం ప్రతినిధులు ఖమ్మంపల్లి యాదగిరి, కర్రోళ్ల బాబు,, డీటీఎఫ్ నాయకులు సత్తయ్య, జేఏసీ నాయకుడు పెద్ది రాజు, తాటికొండ రమేష్, మహేష్ రెడ్డి, నూనె కుమార్ యాదవ్, మధు, ఎల్లయ్య సార్, తోపాటు వివిధ సంఘాల ప్రతినిధులు, కవులు, కళాకారులు, రచయితలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వ పరంగా కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం ప్రతిపాదించిన నియమనిబంధనల వల్ల ఉద్యమకారులకు అందరికీ న్యాయం జరిగే అవకాశం లేకుండా పోతున్నదని అన్నారు అమరుల కుటుంబాలకు, ఉద్యమం లో అంగవైకల్యం పొందినవారికి, కేసులైన వారికి న్యాయం చేసే విషయం లో అభ్యంతరాలు లేకపోయినప్పటికీ అవిమాత్రమే ప్రధానం కాకూడదని అన్నారు. ఉద్యమం లో అనేక మంది, అనేక రకాలుగా ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని అన్నారు.. సిద్దిపేట కేంద్రం గా తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నాయకత్వం వహించారని ఉద్యమ కాలం లో అనేక కేసులు వారిపై నమోదయ్యాయని పోలీసులు వారిపైన ఎక్కువ కేసులు నమోదు చేశారని అన్నారు.. ఉద్యమం లో పాల్గొన్న అనేక మంది పై అనేక కారణాల వల్ల వారిపై కేసులు నమోదు కాలేదని అంతమాత్రన వారు ఉద్యమకారులు కాకుండా పోరని అన్నారు. ప్రతి ఉద్యమ పిలుపులో అనేక మంది తమ విలువైన సమయాన్ని, కుటుంబాలను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారని తెలిపారు.. ఎవరికి వారుగా జేఏసీ లు కట్టి ఉద్యమించారని తెలిపారు. వారందరకీ తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత ఆశించిన స్థాయిలో తగిన గుర్తింపు లభించలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక మంది తెరమరుగై ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తుల ప్రాధాన్యత పెరగడం శోచనీయమని అన్నారు. ఇంకా అనేక మందికి గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని అన్నారు.. ఉద్యమం లో భాగస్వాము లైన వ్యక్తులు, సంస్థలు, ఉద్యమానికి నాయకత్వం వహించిన సంఘాల బాధ్యులు, కవులు, రచయితలు, విద్యార్థులు తమ తమ అనుభవాలు, జ్ఞపకాలు అక్షరబద్ధం చేసి ఒక చరిత్రగా పుస్తకరూపం లో తీసుకురావాలని అభిప్రాయ పడ్డారు. సిద్దిపేట జిల్లా ఉద్యమకారుల, ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యమకారుల జాబితాను తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని సమావేశం తీర్మానించింది. వచ్చే జూన్ నెలలో జిల్లా స్థాయి ఉద్యమకారుల మహాసభను పెద్దఎత్తున నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. తెలంగాణ లోని సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షల మేరకు, త్యాగల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ ప్రజల ఆకాకంక్షలు, నిరుద్యోగ, రైతాంగ, మహిళల, శ్రామికుల, కార్మికుల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేరే దిశగా ప్రభుత్వాల పాలన కొనసాగే విధంగా ప్రభుత్వాల పై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని సమావేశం లో ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు.

### జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షునిగా మహమ్మద్ ముస్తఫా ఉపాధ్యక్షునిగా ఎర్ర రాజు**



**జమ్మికుంట, మే 24 (నినాదం) :** జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ ను ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షునిగా మహమ్మద్ ముస్తఫా ఉపాధ్యక్షునిగా ఎర్ర రాజు సెక్రటరీగా దొడ్డే ఆంజనేయులు కోశాధికారిగా సుంకరి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా,ఉపాధ్యక్షులు ఎర్ర రాజు మాట్లాడుతూ జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.

## కొనసాగుతున్న వివో ఏల సమ్మె



**చింతపల్లి, మే 24 (నినాదం) :** కనీస వేతనం చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ వివో ఎ.లు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి ఏడో రోజుకు చేరింది. తమ పనికి తగిన కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘ అధ్యక్షుడు జంగయ్య, కార్యదర్శి బేబీ , విజయరాణి, పావని, మేఘమాల, నిర్మల, సుకన్య సరస్వతి. శోభ, అనిత, శ్రీను, యాదగిరి, సరిత, శ్రీలత , జ్యోతి , కవిత , యాదగిరి, మౌనిక, కె. సరిత, తదితరులు పాల్గొన్నారు.

# అర్హతలు లేనివారికి ట్రాన్స్పోర్టు కాంట్రాక్టులు





**అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, మే 24 (నినాదం):** అర్హత లేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు కాంట్రాక్టులు ఇవ్వడం, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు హరిగోసపడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పట్ల నిప్పులు చెరిగారు. నెలల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్న చిత్తశుద్ధిలేని ప్రభుత్వం, అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు అష్టకష్టాలు పడి పండించిన ధాన్యం నీటి పాలవుతుంటే కన్నీటిపర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు కాంట్రాక్టులు ఇవ్వడం వల్ల రైతులకు ఈ దుస్థితి దాపురించిందని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం చేతనైతది కానీ శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయిన నేటికి హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో కుప్పలు, కుప్పలుగా ధాన్యం తడిసిపోయిందని, రైతులు తమ ఆగ్రహ జ్వాలలు, నిరసనలు వ్యక్తమయ్యాయని చెప్పారు. వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల ప్రభుత్వ నిర్లక్ష్యంతో తడిసిపోయిందని, యూరియా కోసం రోజులు తరబడి క్యూలైన్లలో రైతులు వేచి చూశారని అన్నారు. సిఎం రేవంత్ మొత్తం ధాన్యం కొనుగోలు చేశామని బాధ్యతారహితంగా ప్రకటనలు చేశారని, ఆరుగాలం శ్రమించి పంటలు పండించి అమ్ముకోలేని దుస్థితి రైతులకు నెలకొందని చెప్పారు. కెసిఆర్ హయాంలో ప్రతి గింజాను కొని రైతులను ఆదుకున్నామని ఆయన వివరించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి, అధికారుల పర్యవేక్షణ లోపంతో నిత్యం రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. 5లక్షల 42వేల హెక్టార్లలో ధాన్యం పండిందని, లారీలు, ట్రక్కులు లేని వారికి ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ ఇచ్చారని, ట్రాన్స్పోర్ట్ టెండర్లలో లోపం జరిగిందన్నారు.

సివిల్ సప్లైస్ అధికారి స్టీఫెన్ రవీంద్ర అర్హతలేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చెప్పారు. ఒకటే ఏజెన్సీ పలుచోట్ల అవకాశాలు ఇచ్చారని, పక్షపాత ధోరణితో కేసులు అయిన మిల్లర్లకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఒక మిల్లర్ మంత్రి కుమారునికి రేంజ్ రోవర్ కార్ బహుమతిగా ఇచ్చారని దీనిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంత్రి, ఎం.ఎల్.ఏలు తమ అనుచరులకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారని, జిల్లాలో 57 మిల్లుల్లో పంచనామా చేసి కేవలం 34 మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకున్నారని, మిగతా మిల్లులు అధికార పార్టీకి చెందిన వారిపై చర్యలు తీసుకోలేదని చెప్పారు. పక్షపాత ధోరణితో తమ అనుంగు మిల్లర్లకు కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారని, మిల్లర్ల సంఘం అధ్యక్షులుపై కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారని తెలిపారు. ప్రశ్నించే గొంతుకలను పోలీసులను అడ్డం పెట్టుకొని ఆపలేరని, శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయిందని నేటికీ హంతకులను పట్టుకోలేదని, ఇది ముఖ్యమంత్రి వైఫల్యమని, వెంటనే శ్రీధర్ రెడ్డి హంతకులను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల అగచాట్లు, హరిగోసను గమనించి ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మార్కెట్ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి, పలుస రమేష్ గౌడ్, మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాణిక్యం, రాములు, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, సయ్యద్ జమీల్, బాగ్యరాజ్ తదితరులు ఉన్నారు.

**మార్కెట్ యార్డును సందర్శించి రైతులను పరామర్శించిన మాజీ మంత్రి**

చిట్యాల మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి రైతులను పరామర్శించి ఓదార్చారు. రైతుల ఆవేదనను విన్న నిరంజన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నోటికాడికి వచ్చిన ధాన్యం నీటి పాలు అయ్యిందని, తడిసిన ప్రతిగింజా కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సంఘీభావం తెలిపి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL-JUNIOR-CUM-II ADDL - JUDICIAL MAGISTRATE OF FIRST CLASS; MM-DIST, AT: KUSHIAGUDA
OS No. 261 of 2026

BETWEEN:
01.Smt. Maredukonda Bhagya Laxmi W/o. Late Maredukonda Vivekanandam Aged: 53 years, Occ: House Wife
02.Maredukonda Sai Bharath Kumar S/o. late Maredukonda Vivekanandam Aged about: 26 yrs, Occ: Business,
03. Maredukonda Sai Karthika S/o. late Maredukonda Vivekanandam Aged about: 25 yrs, Occ: Student,
(All residence at H.No. 4-61/15/09, Sri Sai Baba Colony, Nagaram Keesara, Nagaram, M M-Dist, TS-500083)
Petitioners/Plaintiffs No. 1 to 3
AND
01.All concerned
02.The Hon'ble Tahsildar, Mandal Revenue Officer, (MRO) Keesara Mandal, MM-Dist, TS-500078
.....Respondents/Defendants No.1&2

To,
All concerned whomsoever it may concern, whereas the petitioners/ plaintiffs have filed above mentioned suit against the defendants for declaration to declare themselves as legal heirs of Late Maredukonda Vivekanandam, S/o. Late Maredukonda Ramalingaiah Chary, who expired on: **21/08/2024,** (DOD) in respect of any objections from anyone for the declaring the legal heirs of Late Maredukonda Vivekanandam, S/o. Late Maredukonda Ramalingaiah Chary. Take notice that the above case is posted on: **11/06/2026, at 10.30 AM** for appearance of defendants and filing objections or claims, in default the case will be decided ex-parte in accordance with law.

(BY ORDER OF COURT)
Gurram Sridhar,
Musali Pramod, Smt.G.Srijaya
Advocates & Associates
Office: # Plot No. 16, BHEL Colony, Near Usha Godown, Rasoolpura, Secunderabad- 500003, Telangana

## సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

CIN: L18100TG2007PLC053831

రిజిస్టర్డ్ ఆఫీస్: 1వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్డు, సికింద్రాబాద్, తెలంగాణ-500003. కార్పొరేట్ ఆఫీస్: ఎ-101, కన్హ అపార్ట్మెంట్,128, ఛావని, కటోల్ రోడ్, నాగ్పూర్-440013, ఎంహెచ్. టెలి నెం. 040 27813360, 0712-2591072, ఇ-మెయిల్: samba.ngp@gmail.com, వెబ్సైట్: www.suryaamba.com

**31.03.2026తో ముగిసిన ఆడిట్అయిన స్వతంత్ర ఆర్థిక ఫలితాల సారాంశం**

(ఒక్కో షేరు డేటా మినహా రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు | |
|---|---|---|---|---|---|
| | 31-03-2026 ఆడిట్అయినవి | 31-12-2025 ఆడిట్కానివి | 31-03-2025 ఆడిట్అయినవి | 31-03-2026 ఆడిట్అయినవి | 31-03-2025 ఆడిట్అయినవి |
| ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరం) | 4,782.13 | 4,949.56 | 5,537.80 | 20,779.92 | 21,539.66 |
| ప్రస్తుత కాలమునకు లాభము (పన్ను, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్కు పూర్వము) | 108.51 | 124.93 | 107.21 | 417.22 | 284.97 |
| *పన్ను తరువాత ప్రస్తుత కాలానికి లాభం | 71.56 | 92.33 | 83.72 | 304.28 | 117.29 |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం పన్ను తరువాత (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టము) కలిగి ఉన్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 63.76 | 93.61 | 104.07 | 300.31 | 122.37 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఒక్కొక్కటి రూ. 10/- ల ముఖ విలువతో) | 293.19 | 293.19 | 293.19 | 293.19 | 293.19 |
| రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) & గత సంవత్సరపు ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్లో తెలిపిన విధముగా ఇతర ఈక్విటీ | - | - | - | 6,252.65 | 5,981.66 |
| ఒక షేరుకు ఆదాయములు (వార్షికము కానివి) (రూ. లలో) | | | | | |
| బేసిక్: | 2.44 | 3.15 | 2.86 | 10.38 | 4.00 |
| డైల్యూటెడ్: | 2.44 | 3.15 | 2.86 | 10.38 | 4.00 |

*రిపోర్టింగ్ కాలమునకు మినహాయించిన మరియు అసాధారణ ఐటమ్లు ఏమీలేవు

గమనికలు:

1. 31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరపు కంపెనీ ఆర్థిక ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి సిఫార్సు చేయబడినవి మరియు తేది: 23 మే, 2026న జరిగిన కంపెనీ బోర్డుచే సమావేశంలో ఆమోదించబడినవి. 31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరపు స్వతంత్ర ఆర్థిక ఫలితాలలో మార్పులేని అభిప్రాయంతో సంస్థ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు సంక్షిప్త సమీక్ష నివేదికను జారీచేసారని కంపెనీ ధృవీకరించినది.
2. తదుపరి వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి, 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 10/- విలువ గల ప్రతి ఈక్విటీ షేరుకు రూ. 1.00/- చొప్పున తుది డివిడెండ్ను బోర్డు సిఫార్సు చేసింది.
3. ప్రస్తుత కాలమునకు ప్రజెంటేషన్ అనుగుణంగా అవసరమని భావించిన చోట గత కాలపు సంఖ్యలు రీ గ్రూప్ చేయబడినవి.
4. సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల యొక్క పైన తెలిపిన వివరమైన నమూనా యొక్క సారాంశము స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. సవివరమైన ఆర్థిక ఫలితములు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్సైట్ అనగా BSE లిమిటెడ్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్సైట్: www.suryaamba.com లో లభించును.

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ తరపున
సం/- వీరేందర్ కుమార్ అగర్వాల్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN: 00013314

తేది: 23.05.2026
ప్రదేశం: సికింద్రాబాద్

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

**• రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**






**వనపర్తి ప్రతినిధి, మే 24 (నినాదం) :** రాబోయే వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసారి అనసూయ, ఇతర సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లు, అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు వచ్చి ఇంకా కొనుగోలు చేయని ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని వారికి భరోసా కల్పించాలని, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి బాయిల్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది తెలంగాణలో ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ ఒక ఏడాదిలోనే వరి ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించి రైతుల ఖాతాల్లో 45 వేల కోట్ల రూపాయలను జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుల సంక్షేమం అని తెలిపారు. ఈ పది రోజులు అందరూ కలెక్టర్లు వరి ధాన్యం కొనుగోళ్ల పైనే దృష్టి పెట్టి సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అవసరమైన చోట స్థానిక హమాలీలను నియమించు కోవాలన్నారు. రవాణా సమస్య లేకుండా చూడాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న ఇతర పంటలను రైతులు తెలంగాణలోకి తరలించకుండా సరిహద్దు జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి -మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ అన్ని కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. నిర్దేశించిన గడువులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. రోజువారీగా నిర్దేశిత కొనుగోలు లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. లారీల విషయంలో ఎటువంటి సమస్య తలెత్తడానికి వీలులేదని, రవాణా శాఖ అధికారులు చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న లారీలు, డీసీఎంలు, ట్రాక్టర్లను ధాన్యం తరలించడానికి మళ్ళించాలని ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం అన్లోడ్ చేయడానికి గోడౌన్ లలో అవకాశం ఉన్న వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 'మహిళా ఉన్నతి, తెలంగాణ ప్రగతి' అనే నినాదంతో మహిళా అభివృద్ధి కొరకు పాటుపడుతుందని అన్నారు. మే 25 నుంచి 30 వరకు మహిళా వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు అన్ని కార్యక్రమాలను మహిళలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని తెలిపారు. నిర్దేశించిన విధంగా ప్రతిరోజు రోజువారి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, డిఎస్ ఓ కాశీ విశ్వనాథ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మిల్లర్లకు తరలించాలి

**• జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి, మే 24 (నినాదం):** కొనుగోలు చేసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మిల్లులకు తరలించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ లేకుండా క్లోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలిసి ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ముందే సిద్ధం చేసుకున్న కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రానున్న 6, 7 రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇందుకుగాను ప్రతిరోజు ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించడమే కాకుండా, సంబంధిత అధికారులతో సమీక్షించి, మిల్లుల వద్ద తక్షణమే ధాన్యం అన్లోడింగ్ చేసుకునేలా చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ మంత్రి కి తెలియజేశార అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం మొత్తాన్ని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మిల్లులకు తరలించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్లోజ్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లర్లు వెంటనే ధాన్యాన్ని దించుకోవాలని, ఏ కొనుగోలు కేంద్రంలో ధాన్యం పెండింగ్ లేకుండా చూడాలని చెప్పారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో త్వరగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి ఎన్ .ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇంకా 8.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగాల్సి ఉందని, అధికారులు వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మిల్లర్లు, ట్రేడర్లు తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ లేకుండా పూర్తిగా కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియను ముగించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రాంపతి , మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం తరలించేందుకు లారీల కొరత లేకుండా చూడాలి

**• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, మే 24 (నినాదం):** వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి వనపర్తి మండలం పెద్దగూడెంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది, ఇంకా ఎంత ధాన్యం మిగిలి ఉంది అనే వివరాలను పరిశీలించారు. ఇంకా 11 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉందని కొనుగోలు కేంద్రం ఇంచార్జి బదులిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం కారణంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి వేగంగా కేటాయించిన మిల్లు లేదా గోడౌన్ కు తరలించాలని సూచించారు. ఆకస్మిక వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

# రైతులు ఆందోళన చెందవద్దు..
# ప్రతి గింజ కొనుగోలు చేస్తాం





**• అదనపు కలెక్టర్ వినోద్కుమార్**

**వనపర్తి ప్రతినిధి, మే 24 (నినాదం):** రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వినోద్ కుమార్ అన్నారు. అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. శనివారం కురిసిన అకాల వర్షం కారణంగా వనపర్తి మండలంలోని పలు వరి కొనుగోలు కేంద్రాలు ప్రభావితమైన నేపథ్యంలో అదనపు కలెక్టర్ ఆదివారం వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల, పెద్దగూడెం గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షపు నీరు చేరి తడిసిపోయిన ధాన్యం కుప్పలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం కారణంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం మరింత తడవకుండా తగినన్ని టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వర్ష సూచన ఉన్నందున కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అకాల వర్షాల వల్ల రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఐకెపి, సొసైటీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి ప్రతినిధి, మే 24(నినాదం):** జిల్లాలో రాబోయే మూడు రోజుల పాటు తీవ్ర ఎండలు ఉండే పరిస్థితులు దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఇటీవల నమోదైన గణాంకాల ప్రకారం జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45.7జ నమోదు అయ్యిందని, ఈ నేపథ్యంలో రాబోయే మూడు రోజులు ఉష్ణోగ్రతల అంచనాల మేరకు వాతావరణ శాఖ జిల్లాల వారీగా హెచ్చరికలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాల్లో రాబోయే మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు 45లీజ పైగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రెడ్ అలెర్ట్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

- ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలి.
- తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం, నిమ్మరసం వంటి ద్రవాలు తరచూ తీసుకోవాలి.
- బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ లేదా గుడ్డ కట్టుకోవాలి.
- వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.
- డీహైడ్రేషన్ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు తీసుకోవాలి.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మే 24 (నినాదం):** తెలంగాణ వైతాళికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మొట్టమొదటి ఎమ్మెల్యే సురవరం ప్రతాప్ రెడ్డి 130 వ జయంతి ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా వైభవంగా నిర్వహిస్తున్నామని నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో జయంతి ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని, అదొక చరిత్ర అని, భావితరాలు ఆయన జీవిత విశేషాలు తెలుసుకోవలసిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. విద్యావేత్తలు, సాహితీవేత్తలు, మేధావులు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల శ్రేణులు, కవులు, కళాకారులు, సామాజిక విశ్లేషకులు ప్రత్యేకంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో డాక్టర్ వీరయ్య, శంకర్ గౌడ్, తిరుమలేశ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా

## వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మధుసూదన్, ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గోపాల్**



**భూపాలపల్లి ప్రతినిధి, మే 24(నినాదం):** భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మధుసూదన్, ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గోపాల్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్యాంపులో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, చికిత్స పొందుతున్న ఇన్పేషెంట్ల ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న చికిత్స, ఔషధాల లభ్యత, వైద్య సిబ్బంది విధుల నిర్వహణపై సమగ్రంగా ఆరా తీశారు. ముఖ్యంగా వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి పత్తికుంట చెరువును పరిరక్షించాలి

**సామాజిక కార్యకర్త ఆకుల సతీష్**



**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం):** బాచుపల్లి హిల్ కౌంటీ ఎదురుగా ఉన్న సుమారు 11 ఎకరాల విస్తీర్ణం గల పత్తికుంట చెరువు 2020 వరకు మంచినీటి చెరువుగా ఉండేదని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు. నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం పై ప్రాంతాల నుండి వచ్చే డ్రైనేజ్ నీటిని పైప్లైన్ ద్వారా చెరువులోకి మళ్లించడం వల్ల ప్రస్తుతం చెరువు పూర్తిగా కాలుష్యానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరం పొడవునా డ్రైనేజ్ నీరు చెరువులో కలవడం కారణంగా గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి, దుర్వాసన వ్యాపిస్తూ స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెరువులోకి డ్రైనేజ్ నీరు చేరకుండా తక్షణమే డ్రైనేజ్ పైప్లైన్ను రాజీవ్ గాంధీ నగర్ వరకు పొడిగించి మళ్లించాలని డిమాండ్ చేశారు. చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులు చేపట్టడం ద్వారా చెరువును పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించి సిఎంసి, నిజాంపేట్ సర్కిల్ అధికారులు ప్రత్యేక నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆకుల సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు హనుమయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా

# కొనుగోలు పూర్తి చేయాలి

**వికారాబాద్, మే 24(నినాదం ):**
జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే




పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, వీసీ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలోఎస్ పి స్నేహ మెహ్రా ఐ పీ ఎస్ ,అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారి, జడ్ పి సి ఇ ఓ సుధీర్,డి ఆర్ డి ఎ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారి సుదర్శన్, మోహన్ కృష్ణ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెర కార్పొరేషన్ నూతన చైర్మెన్

# గుంజ రేణుక ఆత్మీయ సమ్మేళనం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం)**
అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మంజుల్కర్ ఆధ్వర్యంలో గాజులరామారం లోని చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజ రేణుక నారాయణ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వడ్డెర కార్పొరేషన్ నూతన చైర్మన్ గుంజా రేణుక నారాయణ ను వడ్డెర సంక్షేమ సంఘం ముఖ్య నేతలతో కలిసి ఆయన గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన చైర్మన్ రేణుక నారాయణ కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. వడ్డెర కులస్తుల అభివృద్ధికి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వడ్డెరల సమస్యలను పరిష్కరిం చాలని వడ్డెర సంక్షేమ సంఘం నూతన చైర్మన్‌కు సూచిం చారు.



అనంతరం మాజీ శాసనసభ్యులను కార్పొరేషన్ చైర్మన్ రేణుక శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, గోగుల సరిత, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరిబాబు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు

- సుడా, జిల్లా గ్రంథాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు
- సంక్షేమ పథకాలను గ్రామ, గ్రామానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు
- జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు
- మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం కొనసాగింపు
- ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సుడా, జిల్లా గ్రంథాలయ చైర్మన్‌లకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బట్టి, మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం



**ఖమ్మం, మే 24(నినాదం):**
కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆదివారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని, అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు.సుడా, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు. 2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించుకున్నామని, గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని, ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం, మహిళా కమిటీలు, మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు.
పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నా మని తెలిపారు. జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని, కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు. నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని, ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం, మంత్రి, ఖమ్మం ఎంపీ, సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై

# పోలీసుల మెరుపు దాడి..

**జెసిబి టిప్పర్ స్వాధీనం, డాక్టర్లు పరార్..**

**చేవెళ్ళ మే 24( నినాదం):**
చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం నాగర్‌గూడ, -పోతుగల్ గ్రామ శివారు ఈసీ వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు దాడి చేసి ఒక టిప్పర్ ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం వాగులో ఇసుకను జెసిబి, టిప్పర్ ట్రాక్టర్ల సహాయంతో అక్రమంగా తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



పోలీసులు చేరుకునేలోపే కొన్ని ట్రాక్టర్లు, అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. అయితే, జేసీబీ టిప్పర్ ని పోలీసులు షాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ టిప్పర్,టీజీ 12టీ 2745, జేసీబీ నంబర్ టి ఎస్ 36ఎ9258 గల వాహనాలు,పోతుగల్ గ్రామానికి చెందిన కేశపల్లి కర్ణాకర్ రెడ్డి, అలియాస్ భాను రెడ్డి కి చెందినదిగా స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు పరారీలో ఉన్న వాహనాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా జరుగుతున్న ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు..









# త్రివేణి సంఘమం... భక్త జన సందోహం

- పుష్కర స్నానాలకు పోటెత్తిన భక్తులు
- తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు రద్దీ
- కిక్కిరిసిన క్యూలైన్లు.. ఆలయాల్లో దర్శనాలు
- ప్రముఖుల స్నానాలు, ఆలయంలో పూజలు
- ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక ప్రదర్శనలు




**భూపాలపల్లి ప్రతినిధి, మే 24(నినాదం):**
సరస్వతి నది అంత్య పుష్కరాలను పురస్కరించుకొని త్రివేణి సంఘమంకు భక్తుల ప్రవాహం భారీగా పెరిగింది. ఆదివారం సెలవురోజు కావడంతో నాలుగవ రోజు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఛత్తీస్ గఢ్, కర్ణాటక నుంచి భక్తులు కాళేశ్వరానికి పోటెత్తారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతినదిలో పుష్కర పుణ్యస్నానాలు ఆచరించారు. నదీమాతకు పూజలు చేశారు. పిండ ప్రదాన పూజలు చేశారు. పితృదేవతలకు తర్పనాలు నిర్వహించారు. నదీమాతకు దీరె, సారె సమ ర్పించారు. ముత్తయిదువలు వాయినాలు ఇచ్చిపుచ్చుకు న్నారు. భక్తులతో పుష్కరిని నిండిపోయి దర్శమిచ్చింది.

**సెలవురోజు రద్దీ..**
వికెండ్ కావడంతో పుష్కర స్నానానికి భక్తుల రద్దీ పెరిగింది. గత మూడు రోజులతో పోల్చుకుంటే నాల్గవ రోజు పుష్కర ఘాట్ ల వద్ద భక్త జన సందోహం నెలకొంది. హైదరాబాద్, వరంగల్, భూపాలపల్లి మీదుగా, మంథని, కాటారంగా భారీగా వాహనాలు తరలివచ్చాయి. ఎండ వేడికి గురి కాకుండా భక్తులు ఉదయం, సాయంత్రం పుష్కర స్నానాలు ఆచరించారు.

**కిక్కిరిసిన క్యూ లైన్లు..**
భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో అటు పుష్కర ఘాట్ల వద్ద, ఇటు ఆలయంలో క్యూ లైన్ల వద్ద రద్దీ నెలకొంది. పుష్కర స్నానం అనంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసి పోయాయి. స్వామి వారి దర్శనానికి భక్తులకు సుమారు రెండు నుండి మూడు గంటల సమయం పట్టింది. ప్రధాన తూర్పు ద్వారం, దక్షిణ ద్వారాల ద్వార క్యూలైన్లలో భక్తులను ఎప్పటికప్పుడు క్లియర్ చేశారు. కలెక్టర్ రాహుల్ శర్మ



పరిస్థి తులను సమీక్షిస్తున్నారు. భక్తులు ఎండ వేడికి గురికాకుండా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో దేవాదాయ శాఖ అధికారులు ఉపశమన చర్యలు చేపట్టారు. భక్తులకు మజ్జిగ, త్రాగునీరు అందజేస్తున్నారు.

**ప్రముఖుల పూజలు..**
సరస్వతినది పుష్కరాలకు ప్రముఖుల తాకిడి పెరుగుతుంది. శ్రీ అద్వైతానంద భారతి శ్రీ శ్రీ అవని శృంగేరి జగద్గురువులు శంకరాచార్య మహాసంస్థానం, మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి ఆదివారం సరస్వతి ఘాట్ వద్ద పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించి పంచామృతాలతో అభిషేకం చేశారు. శుభనంద దేవికి మొక్కులు సమర్పించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖులకు వేదపండితులు ఆశీర్వచనం అందజేసి సరస్వతి మాత విగ్రహం బహుకరించారు.

**ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక ప్రదర్శనలు..**
సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలో ఆధ్యాత్మిక ఉత్సాహం, సాంస్కృతిక వైభవం నిండుగా కొనసాగుతున్నాయి. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ



సాంస్కృతి సారథి కళాకారులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుం టున్నాయి. పుష్కర ఘాట్‌ల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలపై సాంస్కృతి సారథి కళాకారులు ఆలపించిన భక్తి గీతాలు, జానపద గీతాలు, ఆధ్యాత్మికానందాన్ని అందించాయి. ముఖ్యంగా సరస్వతి అమ్మవారి మహిమను, నదీ సంస్కృతిని ప్రతిబింబించే పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సరస్వతి పుష్కరాలు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే పవిత్ర పర్వదినాలు కాగా, ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి.

జనగణనకు ఉపాధ్యాయులేనా...?

## విద్యా వ్యవస్థపై ప్రభావం ఎంత?

దేశ అభివృద్ధికి జనగణన ఎంతో కీలకమైన ప్రక్రియ. ఒక దేశంలో ఎంత మంది ప్రజలు ఉన్నారు, వారి జీవన స్థితి, విద్యా స్థాయి, ఉపాధి పరిస్థితులు, వలసలు, పేదరికం వంటి అంశాలపై ప్రభుత్వాలకు స్పష్టమైన అవగాహన కలిగించేది జనగణనే. ప్రభుత్వ పథకాలు, నిధుల కేటాయింపులు, అభివృద్ధి ప్రణాళికలు అన్నీ ఈ గణాంకాల ఆధారంగానే రూపుదిద్దుకుంటాయి. అందుకే జనగణనను అత్యంత ప్రాముఖ్యత కలిగిన జాతీయ కార్యక్రమంగా భావిస్తారు. అయితే ఈ జనగణన బాధ్యతలను మళ్లీ ఉపాధ్యాయుల భుజాలపై మోపడం సరైందా అనే ప్రశ్న ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో ఉపాధ్యాయులను జనగణన విధుల్లో నిమగ్నం చేయడం విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఉపాధ్యాయులపై పెరుగుతున్న అదనపు భారం
గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కావడం లేదు. ఎన్నికల విధులు, ఓటరు జాబితా సవరణలు, సంక్షేమ పథకాల సర్వేలు, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, వివిధ యాప్‌లలో డేటా ఎంట్రీలు వంటి అనేక ప్రభుత్వ పనులు వారికి అప్పగిస్తున్నారు. ఇప్పుడు జనగణన బాధ్యతలు కూడా జత కావడంతో అసలు బోధనకు సమయం తగ్గిపోతోంది. ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థులను తీర్చిదిద్దే శిల్పి. అలాంటి ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉండాల్సిన సమయంలో గ్రామాలు తిరుగుతూ వివరాలు సేకరించాల్సి వస్తే విద్యా ప్రమాణాలు దెబ్బతినడం సహజం.

**జూన్‌లో బడి బాట -- కీలకమైన సమయం**
జూన్ నెల విద్యా సంవత్సరానికి పునాది వేసే సమయం.
ఈ సమయంలో: కొత్త అడ్మిషన్లు
విద్యార్థుల హాజరు నమోదు
పాఠ్య ప్రణాళిక రూపకల్పన
బేసిక్ లెర్నింగ్ అంచనాలు
డ్రాప్ అవుట్ విద్యార్థుల గుర్తింపు
వంటి కీలక కార్యక్రమాలు జరుగుతాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి నెల చాలా ప్రాధాన్యమైనది. ఈ సమయంలో ఉపాధ్యాయులు పూర్తిగా పాఠశాలలో ఉండాలి. కానీ జనగణన పనులతో బయట తిరిగితే విద్యార్థుల అభ్యాసం దెబ్బతింటుంది.

**నిరుద్యోగులకు అవకాశం ఎందుకు ఇవ్వకూడదు?**
దేశంలో లక్షలాది చదువుకున్న నిరుద్యోగ యువత ఉన్నారు. వారిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించి జనగణన బాధ్యతలు అప్పగిస్తే రెండు ప్రయోజనాలు ఉంటాయి. నిరుద్యోగులకు ఉపాధి కొన్ని నెలలపాటు అయినా ఉపాధి లభిస్తుంది. యువతకు ప్రభుత్వ పనులపై అనుభవం వస్తుంది. ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పాఠశాలల విద్యా ప్రమాణాలు దెబ్బతినకుండా ఉంటాయి. విద్యార్థులు నాణ్యమైన బోధన పొందగలుగుతారు. ఇప్పటి డిజిటల్ యుగంలో జనగణన ప్రక్రియను యాప్‌లు, ట్యాబ్‌లు, సాంకేతిక పద్ధతుల ద్వారా నిర్వహించవచ్చు. అందుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి యువతను వినియోగించడం ప్రభుత్వానికి కూడా సులభమే.

**ప్రభుత్వ వాదన ఏమిటి?**
ప్రభుత్వాలు మాత్రం ఉపాధ్యాయులే గ్రామ స్థాయిలో ప్రజలకు పరిచయం ఉన్న వర్గమని, వారికి పరిపాలనా అనుభవం ఉందని చెబుతున్నాయి. నిజమే అయినా, ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి ఉపాధ్యాయులనే వినియోగించడం వల్ల విద్యా వ్యవస్థ బలహీనపడుతోందనే విమర్శలు పెరుగుతున్నాయి.

**విద్యపై దీర్ఘకాల ప్రభావం**
ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యాస నాణ్యతపై అనేక ప్రశ్నలు ఉన్నాయి. విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణితం వంటి ప్రాథమిక నైపుణ్యాలు తగ్గుతున్నాయని పలు సర్వేలు చెబుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఎక్కువగా వినియోగిస్తే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది. ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది. అలాంటి తరగతి గదులను ఖాళీ చేసి ఉపాధ్యాయులను ఇతర పనుల్లో నిమగ్నం చేయడం దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశమే.

**సమతుల్యత అవసరం**
జనగణన కూడా అవసరమే... విద్య కూడా అంతే అవసరం. కానీ ఈ రెండింటిలో సమతుల్యత పాటించాలి. విద్యకు భంగం కలగకుండా ప్రత్యేక సిబ్బంది నియామకం, తాత్కాలిక ఉద్యోగులు, డిజిటల్ వాలంటీర్ల వినియోగం వంటి మార్గాలను ప్రభుత్వం పరిశీలించాలి. ఉపాధ్యాయుడు కేవలం ప్రభుత్వ ఉద్యోగి కాదు... సమాజాన్ని మలిచే మార్గదర్శి. అతని సమయాన్ని ఎంత ఎక్కువగా విద్యార్థుల కోసం వినియోగిస్తే అంత మంచిది. జనగణన కోసం తరగతి గదులు ఖాళీ కావడం కంటే, నిరుద్యోగ యువతకు బాధ్యతలు అప్పగించడం దేశానికి మరింత ఉపయోగకరమైన నిర్ణయమవుతుందనే అభిప్రాయం బలపడుతోంది.




ఉక్కల్కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170.


## బ్లూ బెల్స్ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు

### విద్యార్థుల ప్రతిభకు సర్టిఫికెట్లు.. ఆకట్టుకున్న రోబోటిక్స్, నృత్య ప్రదర్శనలు



**కరీంనగర్, మే24(నినాదం):** స్థానిక హనుమాన్‌నగర్‌లోని బ్లూ బెల్స్ పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. గత నెల 27న ప్రారంభమైన ఈ శిబిరంలో కరాటే, అబాకస్, చక్కని చేతిరాత, నృత్యం, సంప్రదాయ ఆటలు, రోబోటిక్స్, కళాకృతులు, చదరంగం వంటి పలు విద్యా, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు.పదో తరగతి విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రాల ప్రాథమిక అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. ఆటపాటలతో కూడిన బోధన ద్వారా విద్యార్థులు విషయాలను సులభంగా అర్థం చేసుకొని తమ ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. ముగింపు కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయురాలు జంగ సునీత మనోహర్ రెడ్డి వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. రోబోటిక్స్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవి శిబిరాలు పిల్లలను మొబైల్, టెలివిజన్‌లకు పరిమితం కాకుండా సృజనాత్మక దిశగా నడిపిస్తాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా, నగర చైర్మన్ పదవుల దరఖాస్తుల స్వీకరణ

### 30లోపు జిల్లా, నగర చైర్మన్‌ల నియామకాలు పూర్తి చేయనున్నట్లు అబ్జర్వర్ జాకీర్ షరీఫ్ వెల్లడి



**కరీంనగర్, మే24(నినాదం):** సంఘటన్ సృజన అభియాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ పరిశీలకుడు జాకీర్ షరీఫ్ జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పదవులను ఆశిస్తున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అభ్యర్థులతో విడివిడిగా సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఈనెల 30వ తేదీలోపు జిల్లా, నగర చైర్మన్‌ల నియామక ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ డీసీసీ అధ్యక్షుడు వి. అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్, నగర చైర్మన్ అహ్మద్ అలీ పాల్గొన్నారు.

# మమ్మల్ని చంపలేరు.. మేము మళ్లీ వస్తాం!




ప్రపంచ రాజకీయ, సామాజిక పరిణామాల్లో సోషల్ మీడియా ప్రభావం ఎంతగా పెరిగిందో అందుబాటులో ఉన్న గణాంకాలే చెబుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచంలోనే అత్యధిక ఫాలోవర్లు కలిగిన వ్యక్తిగా క్రిస్టియానో రొనాల్డో సుమారు 66 కోట్లకు పైగా అనుచరులతో కొనసాగుతుండగా, లియోనెల్ మెస్సీ 50 కోట్లకు పైగా, సెలీనా గోమెజ్ 40 కోట్లకు పైగా, కైలీ జెన్నర్ దాదాపు 39 కోట్ల మంది అనుచరులతో ప్రపంచ డిజిటల్ ప్రభావశీలుల జాబితాలో నిలిచారు. సోషల్ మీడియా సంఖ్యలు కేవలం వినోద వేదిక కాదని, ప్రజాభిప్రాయాలను ప్రభావితం చేసే శక్తివం తమైన మాధ్యమంగా మారిందని సూచిస్తున్నాయి. ఒక పోస్ట్, ఒక వీడియో లేదా ఒక సందేశం క్షణాల్లోనే ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని చేరుకునే సామర్థ్యాన్ని ఈ డిజిటల్ వేదికలు సంతరించుకు న్నాయి. ఒకప్పుడు వార్తా సంస్థలు, టెలివిజన్ ఛానళ్లకు మాత్రమే పరిమితమైన ప్రభావం నేడు ప్రతి స్మార్ట్‌ఫోన్ చేతిలోకి చేరడం డిజిటల్ విప్లవానికి నిదర్శనం.

**డిజిటల్ ఆయుధం ఎవరి చేతుల్లో ఉంది?**
రాజకీయ రంగంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మాజీ అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, భారత ప్రధాని నరేంద్ర మోదీ వంటి నాయకులు సాంప్రదాయ ప్రచార మార్గాలతో పాటు డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వినియోగిస్తూ కోట్లాది మందిని చేరుకుంటున్నారు. అందుబాటులో ఉన్న పబ్లిక్ సమాచారం ప్రకారం, ప్రధాని నరేంద్ర మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్లకు పైగా ఫాలోవర్లను సంపాదించిన తొలి రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందారు. నేడు ఎన్నికల ప్రచారాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ నిర్ణయాలు, రాజకీయ చర్చలు అన్నీ సోషల్ మీడియా ద్వారానే వేగంగా ప్రజల్లోకి చేరుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక వైరల్ పోస్టు, ఒక మీమ్ లేదా ఒక హ్యాష్‌ట్యాగ్ లక్షలాది మందిని ప్రభావితం చేయగల స్థాయికి చేరుకోవడం డిజిటల్ యుగం ప్రత్యేకత. దీంతో ప్రజాభిప్రాయాన్ని మలిచే శక్తి ఇక కేవలం రాజకీయ పార్టీలకే కాకుండా, డిజిటల్ కమ్యూనిటీలు, ఆన్‌లైన్ వేదికల చేతుల్లోనూ కేంద్రీకృతమవుతోంది.

**సరికొత్త తరాన్ని నడిపిస్తున్నది వినోదమా.. లేక నిరసనలా?**
అంతర్జాతీయ ధోరణుల నేపథ్యంలో, వ్యంగ్య రాజకీయ కంటెంట్‌తో గుర్తింపు పొందిన 'సీజేపీ' వంటి డిజిటల్ కమ్యూనిటీలు తక్కువ కాలంలోనే విస్తృత ఆదరణ పొందడం ఆశ్చర్యకరం కాదు. ముఖ్యంగా జెన్–జీ యువతలో రాజకీయ చర్చల రూపం గణనీయంగా మారిపోయింది. ఒకప్పుడు రాజకీయ అవగాహన కోసం పత్రికలు, టెలివిజన్ చర్చలు ప్రధాన ఆధారాలైతే, నేడు రీల్స్, మీమ్స్, షార్ట్ వీడియోలు, డిజిటల్ ప్రచారాలే యువత దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వినోదం, వ్యంగ్యం, విమర్శ, నిరసన. ఈ నాలుగు అంశాలను ఒకే వేదికపై కలిపి ప్రజలతో మమేకమయ్యే కొత్త సంస్కృతి వేగంగా విస్తరిస్తోంది. అందుకే సోషల్ మీడియా వేదికలపై ఏర్పడే భారీ కమ్యూనిటీలు కేవలం వినోద సమూహాలు కాకుండా సామాజిక, రాజకీయ చర్చలకు దిశానిర్దేశం చేసే శక్తులుగా ఎదుగుతున్నాయని కమ్యూనికేషన్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. డిజిటల్ ప్రపంచంలో ప్రభావం ఇప్పుడు సభ్యుల సంఖ్యతో పాటు వారి చురుకుదనం, భాగస్వామ్యం, స్పందనలపై కూడా ఆధారపడి ఉంది.

**అదృశ్యమయ్యే లోకంలో శాశ్వతంగా మిగిలేది ఏది?**
డిజిటల్ ప్రభావం ఎంత పెరిగినా, దాని స్థిరత్వాన్ని నిర్ణయించేది కేవలం ఫాలోవర్ల సంఖ్య కాదు. విశ్వసనీయత, ప్రజల అనుబంధం, కంటెంట్ నాణ్యత. ఇటీవల సోషల్ మీడియా సంస్థలు తమ నిబంధనల పరిధిలో నకిలీ, బాట్ ఖాతాలపై చర్యలు చేపట్టడంతో ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రముఖ ఖాతాలు లక్షలాది ఫాలోవర్లను కోల్పోయిన ఘటనలు నమోదయ్యాయి. ఇది డిజిటల్ ప్రపంచంలో సంఖ్యల కంటే నిజమైన ప్రజాదరణకే విలువ ఉంటుందని మరోసారి గుర్తు చేసింది. అందుకే “మమ్మల్ని చంపలేరు.. మేము మళ్లీ వస్తాం” అనే నినాదాన్ని కేవలం ఒక సోషల్ మీడియా వేదికకు సంబంధించిన తాత్కాలిక ప్రకటనగా కాకుండా, డిజిటల్ యుగంలో ఆలోచనలు, కమ్యూనిటీలు, ప్రజా చర్చలు కొత్త రూపాల్లో పునరావృతమవుతూనే ఉంటాయనే సంకేతంగా చూడవచ్చు. డిజిటల్ ప్రపంచంలో ఖాతాలు మూతపడవచ్చు, వేదికలు మారవచ్చు, అల్గారిథమ్‌లు మారవచ్చు, కానీ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన ఆలోచనలు మాత్రం కొత్త మార్గాలను వెతుక్కుంటూ తిరిగి ముందుకు వస్తూనే ఉంటాయి.




ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464


# మసక బారుతున్న కౌటుంబిక సంబంధాలు



భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఆ వ్యవస్థ మూలాలే నేడు ఆధారాలను కోల్పోతున్నాయి. రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు, సమైక్యత, సంఘటిత సమిష్టి జీవన విధానం గురించి ఈ కాలంలో పట్టింపులు లేకుండా పోతున్నాయి.

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి.

నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందుపరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. మనదేశంలో ఉమ్మడి కుటుంబాలు సిరిసంపదలతో తూలతూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ముచ్చటేస్తుంది. తల్లిదండ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు ఆప్యాయతలు ప్రేమానురాగాలకు నిలయాలు. పిల్లలు చిన్నవయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉద్భవిస్తున్నాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించి నప్పటికీ వంశవృక్షపు వేళ్లు మాత్రం మొదటి కుటుంబం వద్దే ఊనుకుని ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం సహజం.

ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్‌లోనో, మొబైల్ లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావ డం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు.


విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీద తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది.

డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే మన కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరునాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం.

కుటుంబ దౌర్జన్యం చట్టం 498–ఎ ను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని విజ్ఞులు, అనుభవజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.


రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్....
9440595494


## జీవిత పుస్తకం



మన సంపాదన మన వెంట రాదు
మన కర్మలే మన వెంట వస్తాయి
సత్కర్మలు స్వర్గానికి నిచ్చెనలు
అక్రమ చేతులు నరక కూపాలు !

పండ్ల చెట్టు తల వంచుతుంది
సాఫల్య వ్యక్తి వినమ్రంగా ఉంటాడు
చెట్టు ఎండలో ఉన్నా నీడనిస్తుంది
మంచోళ్లు కష్టాల్లోనూ చేయూత ఇస్తారు !

నవ్వినోళ్లకు బాధలు లేవని కాదు
నవ్వుతూనే కష్టాల కడలిని ఈదుతారు
జనాన్ని నవ్విస్తూ లోలోన కుమిలి పోతారు
నవ్వుతూనే భవ సాగరాన్ని ఈదుతారు !

నీ కష్టాల్లో నట్టేట వదిలి వెళ్లేటోళ్లు
సంపద చూసి నీ పంచన చేరుతారు
నీవు కాదు నీ వెనుక సంపద కావాలి
వారు డబ్బు చుట్టూ చేరే నర చీమలు !


జీవితం ఓ నూతన నోటు పుస్తకం
ప్రతి దినానికి ఓ తెల్ల పేజీ ఉంది
నీ ఆత్మ కథ రాయాల్సింది నువ్వే
ఒక్క పేజీని కూడా తెల్లగా వదలకు !

మనసును తుంచడం కాదు..
ప్రేమించడం నేర్చుకున్నా
బంధాలను విరవడం కాదు..
నిలబెట్టుకోవడం తెలుసుకున్నా
గర్వంగా తల ఎత్తడం కాదు..
వినమ్రంగా తల వంచడం నేర్చుకున్నా !

చదువులు లేకపోయినా..
సంస్కార సంపద కలిగిఉన్నా
నేను పుట్టెడు దుఃఖంలో ఉన్నా..
అందరిని నవ్వించడం నేర్చుకున్నా
పేదరిక తాళ్లతో చేతులు కట్టేసినా..
మాట సహాయం చేయడం నేర్చుకున్నా !


మధుపాళీ
9949700037


# థైరాయిడ్ రుగ్మతలతో 42 మిలియన్ల భారతీయులు



25 మే 1965న ఏర్పడిన 'యూరోపియన్ థైరాయిడ్ అసోసియేషన్'కు గుర్తుగా ప్రతి ఏటా 25 మే రోజున 'ప్రపంచ థైరాయిడ్ దినం' నిర్వహిస్తూ, థైరాయిడ్ రుగ్మతలకు గల కారణాలను, నివారణ మార్గాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరుగుతున్నది. 25 నుంచి 31 మే వరకు ప్రతి ఏట 'అంతర్జాతీయ థైరాయిడ్ అవగాహన వారం' కూడా నిర్వహించడం అనవాయితీగా మారింది. 25 మే 2008 నుండి ప్రారంభమైన ప్రపంచ థైరాయిడ్ దినం వేదికగా థైరాయిడ్ రుగ్మతలు, జాగ్రత్తల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రసార మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమ వేదికలు, సభలు, సమావేశాలు, చర్చలు, విద్యాలయాల్లో పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. సీతాకోక చిలుక ఆకారంలో ఉన్న థైరాయిడ్ వినాళ గ్రంథి మానవ మెడ కింది భాగంలో ఉంటుంది. ఎండోక్రైన్ వ్యవస్థలో భాగమైన థైరాయిడ్ గ్రంధిలో రెండు రెక్కల్లాంటి ఆకారాలను 'లోబ్స్' అని, వాటిని కలిపే కణజాలాన్ని 'థైరాయిడ్ ఇస్తుమస్' అని అంటారు. శరీరంలో జరిగే జీవక్రియలను నియంత్రించే 64 (థైరాక్సిన్), టి3 (ట్రై అయొడోథైరోనిన్) మరియు పెప్టైడ్ హార్మోన్ అనబడే కాల్సిటోనిన్ హార్మోన్లను స్రవిస్తుంది. థైరాయిడ్ హార్మోన్లతో సక్రమ జీవ క్రియ రేటు, గుండె పనితనం, మహిళల్లో రుతు చక్ర నియంత్రణ, కండర మరియు జీర్ణ క్రియ విధులు, మెదడు అభివృద్ధి, ఎముకల పటిష్టత, ప్రోటీన్ సంశ్లేషణం, పిల్లల శారీరక అభివృద్ధి లాంటి ముఖ్య విధులను నిర్వహిస్తాయి. మెదడు కింది భాగాన ఉన్న పిట్యూటరీ గ్లాండ్ స్రవించే క్రియాశీలత ఆధారపడి ఉంటుంది. థైరాయిడ్ హార్మోన్లు అవసరం కన్న అధికంగా లేదా తక్కువగా స్రవించడం వల్ల పలు రుగ్మతలు కలుగుతాయి. అయోడిన్ లోపంతో థైరాయిడ్ వాపు (థైరాయిడిటిస్), గాయిటర్ (థైరాయిడ్ ఎన్లార్జ్ మెంట్), థైరాయిడ్ నోడ్యూల్స్, కాన్సరస్ ట్యూమర్, థైరాయిడ్ సర్జరీ, జెనెటిక్ ప్రీడిస్పొజిషన్, ఆటో ఇమ్యూన్ గ్రేవ్స్ డిసీజ్, కాంజెనిటల్ సమస్యలు, థైరాయిడ్ స్టార్మ్ లాంటివి థైరాయిడ్ రుగ్మతలకు కారణం అవుతాయి.

థైరాయిడ్ గ్రంధి అతి చురుకుగా పని చేసినప్పుడు 'హైపర్ థైరాయిడిజమ్' రుగ్మత కలిగి చెమట పట్టడం, ఆందోళనలు, రుతు స్రావం తగ్గడం, ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. థైరాయిడ్ గ్రంధి చురుకుదనం అతిగా తగ్గితే ఆహారం, పాల ఉత్పత్తులు, అయొనైజ్డ్ 'హైపోథైరాయిడిజమ్' రుగ్మత కలిగి బరువు తగ్గడం, ఒత్తిడి పెరగడం అతిగా రుతుస్రావం లాంటి లక్షణాలు కలుగుతాయి.
ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. భారత దేశ జనాభాలో 42మిలియన్ల ప్రజలు థైరాయిడ్ రుగ్మతలతో బాధ పడుతున్నారు. థైరాయిడ్ రుగ్మతల్లో హైపర్ థైరాయిడిజమ్, హైపో థైరాయిడిజమ్, గాయిటర్, థైరాయిడ్ కాన్సర్, థైరాయిడిటిస్ లాంటి రుగ్మతలు ముఖ్యమైనవి. థైరాయిడ్ రుగ్మత ఉందని తెలియని ప్రజలు కూడా అసంఖ్యాకంగా ఉండటం విచారకరం. ఉత్తర భారతంలో హైపో థైరాయిడిజమ్ రుగ్మత అధికంగా బయట పడుతున్నది. ప్రతి 8మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ సమస్య టి ఎస్ హెచ్ ఉందని అంచనా... అయోడిన్ లోపం వల్ల గాయిటర్ వ్యాధి 200 మిలియన్ ప్రజల్లో ఉందని తేలింది. థైరాయిడ్ సంబంధ వ్యాధి నిర్ధారణకు టి3, టి4 మరియు టియసాచ్ హార్మోన్ల స్థాయిని నిర్ధారిస్తారు. కాల్సిటోనిన్ స్థాయిని బట్టి థైరాయిడ్ కాన్సరు నిర్ణయిస్తారు. థైరాయిడ్ రుగ్మతలకు చికిత్సలుగా థైరాయిడ్ సర్జరీ, మెడికేషన్, రేడియో ఆక్టివ్ అయోడిన్, రేడి యేషన్, హార్మోన్ పిల్స్, రీకాంబినంట్ హుమన్ టియస్ హెచ్ విధానాలను వాడతారు. థైరాయిడ్ సమస్యలకు విరుగుడుగా ప్రోటీన్, కాల్షియమ్, అయోడిన్, మెగ్నీసియం మరియు విటమిన్ల ఆహారాన్ని తీసుకునేలా జీవన శైలిని అలవర్చుకోవాలి. అయోడిన్ లోపం ప్రధాన కారణంగా గుర్తించి థైరాయిడ్ సమస్యలకు పిల్లలు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సమగ్ర ఆహారం, పాల ఉత్పత్తులు, అయోడైజ్డ్ ఉప్పు, లాంటివి థైరాయిడ్ గ్రంథికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయి. సులభంగా నివారించగల థైరాయిడ్ రుగ్మతల పట్ల లోతైన అవగాహన కలిగి, తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యకర థైరాయిడ్ వినాళ గ్రంధిని నిర్మించుకుందాం.


రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...
9440595494


# అధికార గడప దాటిన రిజర్వేషన్లు!?



భారతదేశంలో రిజర్వేషన్ల వ్యవస్థ అనేది కేవలం ఒక చట్టపరమైన నిబంధన లేదా ప్రభుత్వ ఉద్యోగాల సాధన మాత్రమే కాదు. అది తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా తీవ్ర అణచివేతకు మరియు వివక్షకు గురైన వర్గాలకు ఆత్మగౌరవాన్ని, సమాన అవకాశాలను కల్పించే ఒక గొప్ప సామాజిక సాధనం. రాజ్యాంగ నిర్మాతలు ఈ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడు, సమాజంలో చిట్టచివరి వరుసలో నిలబడిన పేదవాడికి కూడా సమాన హోదా కల్పించాలనేది వారి పవిత్ర ఆశయం. దశాబ్దాలుగా ఈ రిజర్వేషన్ల సానుకూల ఫలితంగా దేశంలో ఎంతోమంది అట్టడుగు వర్గాల ప్రజలు ఉన్నత స్థానాలకు చేరుకున్నారు, సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. అయితే, కాలక్రమేణా ఈ వ్యవస్థలో ఒక తీవ్రమైన లోపం మరియు అసమానత స్పష్టంగా కనిపిస్తోంది. రిజర్వేషన్ల ఫలాలు నిజంగా అందుకోవాల్సిన నిజమైన పేదలకు చేరడం లేదు. సమాజంలో ఒకసారి రిజర్వేషన్ల ద్వారా ఉన్నత స్థానానికి చేరుకున్న కుటుంబాలే, పదేపదే అదే ప్రయోజనాలను తరతరాలుగా అనుభవిస్తూ పోతున్నాయి. ఈ నేపథ్యంలోనే, “తల్లిదండ్రులు ఐఏఎస్ అధికారులైతే వారి పిల్లలకు మళ్లీ రిజర్వేషన్లు అవసరమా?” అంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు సమాజంలో ఒక కొత్త మేధోమథనానికి తెరలేపాయి. ఈ వ్యాఖ్యలు కేవలం ఒక ప్రశ్న మాత్రమే కాదు, నిజమైన సామాజిక న్యాయాన్ని పునర్నిర్వచించే అద్భుతమైన మార్గదర్శి అని చెప్పవచ్చు.

**సామాజిక ఎదుగుదల తరువాత కూడా కోటా ఎంతవరకు సమంజసం**

ఒక వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి తన స్వయం ప్రతిభతో లేదా మొదటి తరం రిజర్వేషన్ సహాయంతో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ సాధించినప్పుడు, లేదా గ్రూప్–1, గ్రూప్–2 వంటి ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడినప్పుడు, ఆ కుటుంబం ఒక్కసారిగా దేశంలోనే అత్యున్నత సామాజిక, ఆర్థిక స్థాయికి చేరుకుంటుంది. ఆ అధికారికి సమాజంలో విపరీతమైన గౌరవం లభిస్తుంది, అత్యుత్తమ ఆర్థిక భద్రత లభిస్తుంది, వారి పిల్లలకు నగరాల్లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్పొరేట్ పాఠశాలల్లో అంతర్జాతీయ స్థాయి విద్య మరియు వసతులు అందుబాటులోకి వస్తాయి. ఇటువంటి విలాసవంతమైన సదుపాయాలు, భోగభాగ్యాల మధ్య పెరిగిన ఒక ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారి పిల్లల జీవనశైలి, మారుమూల గ్రామంలో సరైన కరెంట్ లేక, సరైన పాఠశాల లేక, కనీసం పుస్తకాలు కొనుక్కోవడానికి కూడా ఆర్థిక స్తోమత లేని ఒక సాధారణ పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి జీవనశైలి ఒక్కటే ఎలా అవుతుంది? ఉన్నతాధికారుల పిల్లలు అనుభవించే విలాసాలు, పొందే విద్యావకాశాలు వేరు, గ్రామాల్లోని పేద పిల్లల బతుకులు వేరు. ఇంతటి సామాజిక, ఆర్థిక వ్యత్యాసం స్పష్టంగా ఉన్నప్పుడు, మళ్లీ ఆ ఐఏఎస్ అధికారి పిల్లలు అదే రిజర్వేషన్ కోటా కింద పోటీ పడటం ఏ రకమైన న్యాయం అని సుప్రీంకోర్టు ప్రశ్నించడం వందకు వంద శాతం సమర్థనీయమైనది మరియు సమాజానికి అవసరమైనది.

**క్రీమీలేయర్ పరిమితిని దాటేస్తున్న సంపన్న అలిగార్కీ**
రిజర్వేషన్ల వ్యవస్థలో 'క్రీమీలేయర్' అంటే ధనిక, ఉన్నత వర్గాల మినహాయింపు అనే భావనను ప్రవేశపెట్టడంలోని ముఖ్య ఉద్దేశం ఇదే. ఒక వర్గంలో బాగా స్థిరపడిన వారిని మినహాయించి, ఆ వర్గంలోని అసలైన పేదలకు అవకాశాలు ఇవ్వాలనేది దీని ప్రధాన లక్ష్యం. కానీ నేడు ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారు, కోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తున్నవారు, రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నవారు తమ పిల్లలకు కూడా అదే కోటాను వర్తింపజేస్తూ సమాజంలో ఒక కొత్త సంపన్న అలిగార్కీని (కొద్దిమంది చేతుల్లోనే అధికారం కేంద్రీకృతం కావడం) సృష్టిస్తున్నారు. దీనివల్ల రిజర్వేషన్ల వల్ల ఒకే వర్గంలోని కొన్ని వందల లేదా వేల కుటుంబాలు మాత్రమే నిరంతరం ప్రయోజనం పొందుతూ దేశంలోనే అత్యంత శక్తివంతమైన శక్తులుగా ఎదుగుతున్నాయి. అదే సమయంలో, అదే వర్గంలోని కోట్లాది మంది గ్రామీణ పేదలు, శ్రామికులు, కాయకష్టం చేసుకునే కూలీలు దశాబ్దాలు గడుస్తున్నా ఇంకా ఆ అట్టడుగు స్థానంలోనే మగ్గిపోతున్నారు. సామాజిక పురోగతి సాధించిన తర్వాత కూడా ఒక కుటుంబం పదేపదే కోటా ప్రయోజనాలపైనే ఆధారపడితే, క్రీమీలేయర్ అనే సూత్రానికి పూర్తిగా అర్థం లేకుండా పోతుంది.

**రాజకీయ హోదా, సంపద ముసుగులో కోటా దోపిడీ**

కేవలం ప్రభుత్వ అధికారుల పిల్లలు మాత్రమే కాదు, సమాజంలో అత్యున్నత రాజకీయ పదవులు అనుభవిస్తున్న నాయకుల పిల్లలకు కూడా నేడు రిజర్వేషన్ల రక్షణ లభిస్తోంది. మంత్రులుగా, ప్రజాప్రతినిధులుగా ఉంటూ కోట్ల రూపాయల ఆస్తులు కలిగి ఉండి, సమాజంలో అగ్రభాగాన నిలిచే రాజకీయ నాయకుల పిల్లలు సాధారణ అట్టడుగు వర్గాల పేద పిల్లలతో పోటీ పడాల్సింది పోయి, రిజర్వేషన్ల ద్వారా సులువుగా అవకాశాలను దక్కించుకోవడం అత్యంత విచారకరం. అధికారం, హోదా, ఆర్థిక బలం అన్నీ ఉన్న వీరు సమాజంలో అణచివేతకు గురైనట్లు ఎలా భావిస్తారు? వీరు రిజర్వేషన్ల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతిసారీ, ఒక నిజమైన పేద విద్యార్థి లేదా నిరుద్యోగి యొక్క ఉపాధి అవకాశం, ఒక కుటుంబపు భవిష్యత్తు శాశ్వతంగా అంధకారంలోకి నెట్టబడుతోంది. ఇది ఒక రకంగా సామాజిక హక్కుల దోపిడీయే అవుతుంది. సంపన్నులు, శక్తివంతులు తమ పిల్లలకు రిజర్వేషన్లను ఒక హక్కుగా కాకుండా ఒక అదనపు సదుపాయంగా వాడుకోవడం సమాజంలో అంతరాలను మరింత పెంచుతోంది.

**నిజమైన అట్టడుగు వర్గాలకు న్యాయం జరిగే మార్గం**

రిజర్వేషన్లు అనేవి ఒక నిర్దిష్ట కుటుంబానికి ఇచ్చే శాశ్వత వారసత్వ హక్కు కాదు. అవి సమాజంలోని అసమానతలను తొలగించడానికి, వివక్షను అణచివేయడానికి రాజ్యాంగం అందించిన ఒక తాత్కాలిక చికిత్స మాత్రమే. రోగికి జబ్బు నయమైన తర్వాత కూడా మందులు ఇస్తూ పోతే అది ఎలా ప్రమాదకరమో, ఒక కుటుంబం సామాజికంగా, ఆర్థికంగా స్థిరపడిన తర్వాత కూడా కోటాను కొనసాగిస్తే అది సమాజ ఆరోగ్యానికే ప్రమాదకరం. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు రిజర్వేషన్ల వ్యవస్థను బలహీనపరచడానికి చేసినవి కావు, దాన్ని మరింత పటిష్టం చేసి అసలైన అర్హులకు చేర్చడానికి ఉద్దేశించినవి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ధిని పక్కనపెట్టి, దేశ అత్యున్నత న్యాయస్థానం చేసిన సూచనలను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఆర్థికంగా బాగా స్థిరపడిన వారి పిల్లలను రిజర్వేషన్ల పరిధి నుంచి మినహాయించేలా స్పష్టమైన, కఠినమైన విధివిధానాలను రూపొందించాలి. అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లోని, అట్టడుగు వర్గాల్లోని నిజమైన పేద ప్రజలకు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువుల కుటుంబాల పిల్లలకు నిజమైన సామాజిక న్యాయం అందుతుంది. సమాజంలో సమతుల్యత ఏర్పడాలన్నా, రాజ్యాంగ నిర్మాతల కలలు నిజం కావాలన్నా సుప్రీంకోర్టు నిలదీసిన ఈ ప్రశ్నకు చట్టబద్ధమైన సమాధానం దొరకడం అత్యంత ఆవశ్యకం.




వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
9848559863

# వేసవిలో డీహైడ్రేషన్ భారిన పడకుండా ఉండాలంటే...

దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో డీహైడ్రేషన్ సమస్యలు కూడా అధికమవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామంది రోజంతా నీళ్లు తాగుతున్నప్పటికీ శరీరంలో నీటి కొరత లక్షణాలు కనిపిస్తూనే ఉంటాయని చెబుతున్నారు. ముఖ్యంగా వేసవిలో అధిక చెమట వల్ల శరీరం నుంచి నీటితో పాటు అవసరమైన ఖనిజాలు కూడా బయటకు వెళ్లిపోతాయి. దీంతో కేవలం నీరు తాగడం సరిపోకపోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో తగినంత ద్రవాలు లేకపోతే మొదట కనిపించే లక్షణాల్లో అలసట ఒకటి. సరైన విశ్రాంతి తీసుకున్నప్పటికీ రోజంతా బలహీనంగా, నీరసంగా అనిపిస్తే అది డీహైడ్రేషన్ సంకేతంగా భావించాల్సి ఉంటుంది. శరీరంలో నీటి స్థాయిలు తగ్గిపోతే రక్తప్రసరణ మందగించి, ఆక్సిజన్, పోషకాలు శరీర భాగాలకు సరిగ్గా చేరవు. దీంతో శక్తి తగ్గి అలసట పెరుగుతుంది.

### తరచూ తలనొప్పి వస్తుంటే..




వేసవిలో తరచూ తలనొప్పి రావడం కూడా డీహైడ్రేషన్‌కు సంకేతమని నిపుణులు చెబుత ున్నారు. శరీరంలో ద్రవ సమతుల్యత దెబ్బ తింటే రక్తప్రసరణలో మార్పులు వచ్చి తల నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఎండలో ఎక్కువసేపు తిరిగిన తర్వాత వచ్చే తలనొప్పిని నిర్లక్ష్యం చేయొద్దని సూచిస్తు న్నారు. మూత్రం గాఢ పసుపు రంగులో కని పించడం లేదా సాధారణం కంటే తక్కువ సార్లు మూత్ర విసర్జన జరగడం కూడా శరీ రంలో నీటి కొరతకు సూచనగా భావించాలి. శరీరం నీటిని ఆదా చేసేందుకు ప్రయత్నించే సమయంలో మూత్రం మరింత కేంద్రీకృతమై ముదురు రంగులో కనిపిస్తుంది. నిపుణుల ప్రకారం మూత్రం రంగు ద్వారా శరీర హైడ్రేషన్ స్థాయిని సులభంగా అంచనా వేయవచ్చు. ఏకాగ్రత తగ్గడం, మతిమరుపు, మెదడు మందగించినట్టు అనిపించడం కూ డా డీహైడ్రేషన్ వల్ల కలిగే సమస్యలలో ఒక టి. శరీరంలో నీటి శాతం స్వల్పంగా తగ్గినా మెదడు పనితీరుపై ప్రభావం పడుతుందని అధ్య యనాలు చెబుతున్నాయి. దృష్టి కేంద్రీక రించడంలో ఇబ్బంది, స్పందన మంద గించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### తాగుతున్నా దాహంగా ఉంటే..

చాలా నీళ్లు తాగుతున్నప్పటికీ దాహంగా అని పించడం లేదా శరీరంలో బలహీనత తగ్గక పోవడం కూడా ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకు సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయి. వేస విలో చెమట ద్వారా సోడియం, పొటాషియం వంటి ఖనిజాలు బయటకు వెళ్లిపోతాయి. కేవలం నీరు తాగడం వల్ల ఇవి తిరిగి భర్తీ కావు. అందుకే కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ వం టి ఎలక్ట్రోలైట్ పానీయాలను కూడా తీసు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తీవ్ర మైన ఎండల సమయంలో శరీరం చెమట ద్వారా ఉష్ణోగ్రతను నియంత్రించేందుకు ఎ క్కువగా పనిచేస్తుంది. ఈ ప్రక్రియలో నీరు, ఖనిజాలను వేగంగా కోల్పోతుంది. ఇవి సకాలంలో భర్తీ కాకపోతే డీహైడ్రేషన్ సమస్య క్రమంగా తీవ్రమవుతుంది. నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### ఆహారంపైనా దృష్టి అవసరం..



వేసవిలో సరైన హైడ్రేషన్ కోసం నీటితోపాటు ఆహారంపైనా దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. దోసకాయ, టమాటాలు, లెట్యూస్ వంటి నీటి శాతం అధికంగా ఉండే కూరగాయలు తీసుకోవాలని చెబుతున్నారు. పుచ్చకాయ, తర్బూజా వంటి పండ్లు శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడతాయని పేర్కొం టున్నారు. నారింజలు ఎలక్ట్రోలైట్ సమతు ల్యతకు ఉపయోగపడతాయని, ద్రాక్ష శరీరా నికి తేమను అందించడంలో సహాయ పడు తుందని తెలిపారు. అలాగే కార్బొనేటెడ్ శీతల పానీయాలు, అధిక చక్కెర కలిగిన డ్రింక్స్‌పై ఆధారపడొద్దని నిపుణులు హెచ్చరి స్తున్నారు. ఇవి శరీరంలో నీటి కొరతను మరింత పెంచే అవకాశం ఉందని చెబుతు న్నారు. రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగడం, ఎక్కువసేపు దాహంగా ఉండకుండా చూసు కోవడం, కొబ్బరి నీరు లేదా ఓఆర్ఎస్ వంటి పానీయాలను తీసుకోవడం ద్వారా వేసవిలో డీహైడ్రేషన్ సమస్యను దూరంగా ఉంచవ చ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## గ్యాస్ సమస్యతో ఇబ్బందా..?
# వాము, సోంపుతో సింపుల్ ట్రీట్మెంట్



**ప్రస్తుత జీవనశైలిలో మార్పులు, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వంటి కారణాలతో చాలామంది గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం సమస్యలతో బాధపడుతున్నారు. అయితే కొన్ని సహజమైన ఆయుర్వేద చిట్కాలు పాటించడం ద్వారా ఈ సమస్యలను చాలావరకు తగ్గించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.**

ఇంటర్నెట్ డెస్క్: ప్రస్తుత జీవనశైలిలో జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, సమయానికి భోజనం చేయకపోవడం, అధిక ఒత్తిడి వంటి కారణాలతో చాలామంది గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న కడుపు సమస్యలకు ప్రతిరోజూ మందులు తీసుకోవడం కంటే, కొన్ని సహజమైన ఆయుర్వేద చిట్కాలను పాటిస్తే ఉపశమనం పొందవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

- వాము – నల్ల ఉప్పు
- సోంపు నీరు
- అల్లం – నిమ్మరసం
- ఇంగువ

## కాఫీ రుచిగా రావడం లేదా..?

ఇంట్లో కాఫీ తయారు చేసే సమయంలో చాలామంది అంచనాలకే ఆధారపడతారు. కానీ మంచి కాఫీ రుచి రావడంలో సరైన కొలతలు చాలా కీలకమని నిపుణులు చెబుతున్నారు. కేవలం రూ.300 నుంచి రూ.500 మధ్యలో దొరికే చిన్న కిచెన్ స్కేల్ ఉపయోగిస్తే కాఫీ తయారీలో ఉండే ఊహాగానాలు పూర్తిగా తగ్గిపోతాయి.
కాఫీ పొడి ఎక్కువైతే కాఫీ రుచి మరీ గట్టిగా, కొన్నిసార్లు చేదుగా మారుతుంది. అదే తక్కువైతే కాఫీ రుచి లేకుండా నీళ్లలా అనిపిస్తుంది. అందుకే కాఫీ పొడి, నీటి నిష్పత్తిని కొలిచి తయారు చేయడం వల్ల ప్రతిసారీ ఒకే రకమైన రుచి పొందవచ్చు. కొద్ది రోజులు ఇలా కొలతలతో తయారు చేస్తే తర్వాత సహజంగానే సరైన అంచనా వచ్చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. కేఫ్‌లలో కాఫీకి ఒకే రకమైన రుచి రావడానికి ప్రధాన కారణం అక్కడి బారిస్టాలు ప్రతి దశను కచ్చితంగా పాటించడమే. కాఫీ పరిమాణం, నీటి ఉష్ణోగ్రత, తయారీ సమయం వంటి అంశాలను నిరంతరం గమనిస్తూ ఉంటారు. ఇంట్లో కూడా కనీసం సాధారణ స్థాయిలో ఈ పద్ధతులను పాటిస్తే కేఫ్ కాఫీకి దగ్గరగా రుచి పొందవచ్చని చెబుతున్నారు.



### ఈ బ్లడ్ గ్రూప్ వారికి చిన్న వయస్సులోనే
# పక్షవాతం వస్తుందంట..!
## తాజా పరిశోధనలో షాకింగ్ నిజాలు

**మన బ్లడ్ గ్రూప్ అనేది కేవలం ఎమర్జెన్సీ సమయాల్లో మార్పిడికి మాత్రమే ఉపయోగపడుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ బ్లడ్ గ్రూప్ మన ఆరోగ్యాన్ని, ముఖ్యంగా పక్షవాతం వచ్చే అవకాశాలను కూడా ప్రభావితం చేస్తుందని తాజాగా పరిశోధనల్లో తేలింది. కాబట్టి ఇంతకూ రక్త రకాలు అనేవి మన ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకుందాం.ఈ బ్లడ్ గ్రూప్ వారికి చిన్న వయస్సులోనే పక్షవాతం వస్తుందంట..! తాజా పరిశోధనలో షాకింగ్ నిజాలు**



మన బ్లెడ్ గ్రూప్ అనేది కేవలం ఎమర్జెన్సీ సమయాల్లో మార్పిడికి మాత్రమే ఉపయోగపడుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ మన బ్లడ్ గ్రూప్ మన ఆరోగ్యాన్ని, ముఖ్యంగా పక్షవాతం వచ్చే అవకాశాలను కూడా ప్రభా వితం చేస్తుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. 2022లో ప్రచురిత మైన ఒక సంచలనాత్మక అధ్య యనం ప్రకారం, A బ్లెడ్ గ్రూప్ ఉన్నవారికి 60 ఏళ్ల లోపే పక్షవా తం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేలింది. మేరీల్యాండ్ విశ్వవిద్యాలయానికి చెందిన వైద్య–శాస్త్రవేత్త మార్క్ గ్లాడ్విన్ ఈ పరిశోధనపై మాట్లాడుతూ, ఇది అత్యంత ముఖ్యమైన, ఆశ్చర్యక రమైన విషయం. ఒక వ్యక్తి రక్త రకం ద్వారా స్ట్రోక్ వచ్చే ప్రమా దాన్ని ముందుగానే అంచనా వేయడానికి మనకున్న జ్ఞానానికి ఇది మరింత బలాన్ని ఇస్తుంది అని పేర్కొన్నారు.

### పరిశోధన ఏం చెబుతోంది

శాస్త్రవేత్తలు సుమారు 17,000 మంది పక్షవాత రోగులు, దా దాపు 6,00,000 మంది ఆరోగ్య వంతమైన వ్యక్తుల డేటాతో కూ డిన 48 జన్యు అధ్యయ నాలను లోతుగా విశ్లేషించారు.

## సెక్యూర్డ్ స్కీం కోసం
# చూస్తున్నారా...?

**సీనియర్ సిటిజన్స్ తమ ఆదాయం కోసం ఏదైనా ప్రభుత్వ పథకం కోసం చూస్తున్నారా అయితే ఓ చక్కటి స్కీం గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పోస్ట్ ఆఫీస్ వారు ప్రవేశపెట్టిన సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం గురించి ఇప్పుడు చూద్దాం. భారత ప్రభుత్వం మద్దతుతో నడుస్తున్న పోస్ట్ ఆఫీస్ వారు ఈ స్కీం ప్రవేశపెట్టారు. కనుక కష్టమర్ల డబ్బుకు భారత ప్రభుత్వం భరోసా అందిస్తుంది. రాజూరా పోస్ట్ ఆఫీసులతో పాటు వివిధ ప్రభుత్వ బ్యాంకులలో అందుసీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీంబాటులో ఉంది. దీనికి ప్రభుత్వ హామీ ఉన్నందున, దీనికి సంబంధించిన రిస్క్ చాలా తక్కువ.**



**వయోవృద్ధుల పొదుపు పథకం (SCSS) అంటే ఏమిటి?**

వయోవృద్ధుల పొదుపు పథకం (రాజూరా) అనేది ప్రభుత్వ మద్దతు ఉన్న ఒక చిన్న పొదుపు పథకం. పదవీ విరమణ చేసిన వ్యక్తులకు సురక్షితమైన పెట్టుబడి మార్గాన్ని క్రమమైన ఆదాయ వనరును అందించడమే దీని లక్ష్యం. ఇది జమ చేసిన మొత్తంపై స్థిర వడ్డీ రేటును అందిస్తుంది, ఈ మొత్తం ప్రతీ క్వార్టర్ లో అకౌంట్ కు జమ చేయబడుతుంది.

**ఎవరు అకౌంట్ తెరవగలరు?**

60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు ఈ పథకం కింద అకౌంట్ తెరవడానికి అర్హులు.
55 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సులో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
50 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న రక్షణ దళాల సిబ్బంది కూడా అర్హులు.
భార్యాభర్తలు కూడా ఉమ్మడిఅకౌంట్ ను తెరవవచ్చు.

**వడ్డీ ఎంత లభిస్తుంది...**

2026–27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (ఏప్రిల్–జూన్), రాజూరా 8.2% వార్షిక వడ్డీ రేటును అందిస్తోంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ చెల్లిస్తారు. ఆ మొత్తం నేరుగా అనుసంధానించబడిన సేవింగ్స్ అకౌంట్ కు జమ అవుతుంది.

**ఎంత పెట్టుబడి పెట్టవచ్చు?**

కనీస పెట్టుబడి: రూ. 1,000
గరిష్ట పెట్టుబడి పరిమితి: రూ. 30 లక్షలు

**ఇతర ముఖ్యమైన విషయాలు ఇవే:**

ఈ అకౌంట్‌లో నిధులను ఒకేసారి మాత్రమే జమ చేయవచ్చు.
SCSS కాలపరిమితి 5 సంవత్సరాలు.
మెచ్యూరిటీ అయిన తర్వాత,అకౌంట్ ను 3 సంవత్సరాల కాలానికి ఒకసారి పొడిగించుకోవచ్చు. అంటే, మొత్తం కాలపరిమితి గరిష్టంగా 8 సంవత్సరాలు ఉంటుంది.
అకౌంట్ ను గడువుకు ముందే మూసివేయడానికి నియమాలు
అవసరం ఏర్పడితే,అకౌంట్ ను గడువుకు ముందే మూసివేయవచ్చు.
అకౌంట్ ను 1 సంవత్సరంలోపు మూసివేస్తే, ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.
అకౌంట్ ను 1 నుండి 2 సంవత్సరాల మధ్య మూసివేస్తే, 1.5% కోత వర్తిస్తుంది.
అకౌంట్ ను 2 సంవత్సరాల తర్వాత మూసివేస్తే, 1% కోత వర్తిస్తుంది.

**టాక్స్ బెనిఫిట్స్ ఇవే:**

SCSSలో జమ చేసిన డిపాజిట్లు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జ కింద పన్ను మినహాయింపులకు అర్హత కలిగి ఉంటాయి. అయితే, ఈ ప్రయోజనం కొత్త పన్ను విధానం కింద అందుబాటులో లేదు. సంపాదించిన వార్షిక వడ్డీ రూ. 1 లక్ష దాటితే, మూలం వద్ద పన్ను కోత (TDS) వర్తించవచ్చు.

SCSS అకౌంట్ ను ఎలా తెరవాలి?
SCSS అకౌంట్ ను ఏ పోస్ట్ ఆఫీసులోనైనా సులభంగా తెరవవచ్చు. దీనికోసం, దరఖాస్తు ఫారమ్‌ను పూరించి, అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.

**అవసరమైన డాక్యుమెంట్లు ఇవే:**

ఆధార్ కార్డు, పాన్ కార్డు, వయస్సు నిర్ధారణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌లు

నినాదం మార్కెట్

## ఆర్‌బీఐ డివిడెండ్‌లో రాష్ట్రాలకూ వాటా పంచండి!

చండీగడ్: కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఇండియా ) ప్రకటించిన డివిడెండ్‌లో రాష్ట్రాలకు కూడా వాటా ఇవ్వాలని పంజాబ్ ఆర్థిక మంత్రి హర్‌పాల్ సింగ్ చీమా డిమాండ్ చేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.2.87 లక్షల కోట్లను డివిడెండ్ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించనున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చీమా స్పందించారు.



అంతర్జాతీయ అనిశ్చితులు, ఆర్థిక ఒత్తిళ్లను కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఎదుర్కొంటున్నాయని చీమా పేర్కొన్నారు. అందువల్ల ఈ అదనపు లాభాలను కేవలం కేంద్రమే తన దగ్గర పెట్టుకోకుండా.. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలకు కూడా పంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం తన ఆర్థిక లోటును తగ్గించుకోవడానికి ఆర్‌బీఐ నిల్వలను విపరీతంగా వాడటం వల్ల, భవిష్యత్తులో దేశ ఆర్థిక స్థిరత్వానికి రక్షణగా నిలిచే ఆర్‌బీఐ ఆర్థిక బలం, స్వయంప్రతిపత్తి దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆర్‌బీఐ వద్ద తగినన్ని నిల్వలు ఉండటం దేశ ఆర్థిక భద్రతకు ఎంతో అవసరమన్నారు.

### లాభాల్లో LIC నే కింగ్..
## త్రైమాసిక ఫలితాల్లో సత్తా



**దిల్లీ:** ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) కీలక మైలురాయిని అందుకుంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఫైనాన్షియల్ రంగంలో అత్యధిక లాభం నమోదుచేసిన కంపెనీగా అవతరించింది. రూ.23,400 కోట్ల నికర లాభంతో మొదటి స్థానం సొంతం చేసుకుంది. ప్రభుత్వరంగ సంస్థలతో పోల్చినప్పుడు అత్యధిక లాభం సాధించిన టాప్ కంపెనీగా ఎల్ఐసీ నిలిచింది.

2025–26 ఆర్థిక సంవత్సరం జనవరి–మార్చి త్రైమాసికానికి గానూ 23 శాతం వృద్ధితో రూ.23,420 కోట్ల నికర లాభాన్ని ఎల్ఐసీ నమోదు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు ఏడాది రూ.19,013 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. ప్రభుత్వరంగానికి చెందిన ఎస్‌బీఐ రూ.19,684 కోట్లు, ప్రైవేటురంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ రూ.19,221 కోట్ల నికర లాభంతో ఎల్ఐసీ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అయితే, వార్షిక ప్రాతిపదికన ఈ రెండు సంస్థలూ ఎల్ఐసీని అధిగమించాయి. పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఎల్ఐసీ రూ.57,419 కోట్ల నికర లాభాన్ని నమోదు చేయగా.. ఎస్‌బీఐ రూ.80,032 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.74,670 కోట్ల లాభంతో తొలి రెండు స్థానాల్లో నిలిచాయి.

ఇక ప్రభుత్వరంగ సంస్థల విషయానికొస్తే.. ఇండియన్ ఆయిల్ కార్పొరేసన్ రూ.11,378 కోట్లు, కోల్ ఇండియా రూ.10,839 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.8,598 కోట్లు, ఎన్టీపీసీ రూ.8,747 కోట్లు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ రూ.4,546 కోట్లు, ఆర్ఈసీ లిమిటెడ్ రూ.3,375 కోట్లు, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రూ.1680 కోట్లు చొప్పున క్యూ4లో లాభాలను నమోదు చేశాయి. మొత్తం కార్పొరేట్ సెక్టార్‌ను పరిగణనలోకి తీసుకున్నప్పుడు టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా అత్యధిక లాభం నమోదు చేసింది. క్యూ4లో రూ.51,970 కోట్ల నికర లాభాన్ని ఈ కంపెనీ ప్రకటించింది. సర్దుబాటు చేసిన స్థూల ఆదాయాల (AGR) బకాయిల విషయంలో ప్రభుత్వం ఊరటనివ్వడంతో ఆరేళ్ల తర్వాత వొడాఫోన్ ఐడియా నికర లాభాన్ని నమోదు చేసింది.

# కొత్త బైక్ కొన్నారా?
## ఫస్ట్ 1000 కి.మీ లోపు ఈ తప్పు చేస్తే..



కొత్త బైక్ కొంటున్నారా?లేదా కొన్నారా? అయితే ఇది మీకోసమే.. బైక్ కొన్న కొత్తలో చాలామంది ఫుల్ స్పీడ్‌తో నడుపు తుంటారు. ఇలా అసలు చేయొద్దు. అందరూ చేసే అతిపెద్ద తప్పు ఇదే.. ఫస్ట్ బైక్ కొన్నాక మొదటి 1000 కిలోమీటర్ల రన్నింగ్ పీరియడ్‌గా పరిగణిస్తారు. ఈ సమయంలోనే ఇంజిన్ భాగాలు సరిగ్గా సెట్ అవుతాయి. బైక్ పర్ఫార్మెన్స్ ఎలా ఉందో తెలిసిపోతుంది. ఈ సమయంలో బైక్‌ను సరిగ్గా నడపకపోతే భవిష్యత్తులో ఇంజిన్ సౌండ్, తక్కువ మైలేజ్, పర్ఫార్మెన్స్ తగ్గడం వంటి అనేక సమస్యలు తలెత్తవచ్చు.చాలా మంది హైస్పీడ్ బైక్ నడపడం, సడన్ బ్రేకులు వేయడం, కొత్త బైక్‌లపై అధిక బరువు వేయడం చేస్తుంటారు. ఇవి నేరుగా ఇంజిన్‌పై ప్రభావం చూపుతాయి. అందుకే కొత్త బైక్ కొన్న తర్వాత ఫస్ట్ సర్వీసు చేయించేంత వరకు కొద్దిగా జాగ్రత్త వహించడం చాలా అవసరం.

## సాయి పేరెంటరల్స్ ఆదాయం రూ.198 కోట్లు

జనరిక్ ఫార్ములేషన్లు, సీడీఎంఓ సేవలు అందించే సాయి పేరెంటరల్స్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో రూ.197.93 కోట్ల ఆదాయం, రూ.13.25 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంత క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.74.23 కోట్లు, నికర లాభం రూ.1.59 కోట్లుగా ఉన్నాయి. పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.380.99 కోట్లు, నికర లాభం రూ.14.37 కోట్లుగా ఉన్నాయి. మార్చి 2026లో ఐపీఓ ద్వారా రూ.285 కోట్లను ఈ కంపెనీ సేకరించింది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కొత్తగా 88 ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. మరో 67 ఔషధ ఉత్పత్తులను ఈ ఆర్థిక సంవత్సరంలో వాణిజ్యపరంగా మార్కెట్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. కొత్త దీర్ఘకాలిక ఒప్పందాలు, వ్యాపార విస్తరణల ద్వారా స్థిరమైన వృద్ధి సాధిస్తామని సాయి పేరెంటరల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.అనిల్ కుమార్ తెలిపారు. గత త్రైమాసికంలో అన్ని అనుబంధ సంస్థలూ మంచి పనితీరును కనబరిచాయని వెల్లడించారు. రాబోయే సంవత్సరాల్లోనూ లాభాల మార్జిన్లను మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు

## పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్లకు గ్రీన్ సిగ్నల్

### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి ఫలించింది



**దుబ్బాక, మే 24(నినాదం) :** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిరంతర కృషి, రైతుల సమస్యలపై చేసిన పోరాట ఫలితంగా పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపటి నుంచే కొనుగోళ్లు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడి హామీ ఇచ్చారు. గత రెండు నెలలుగా పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ యార్డుల్లో ధాన్యం నిల్వ ఉండటంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి రైతులు నష్టపోయారు. ఈ నేపథ్యంలో తొగుట మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు అండగా నిలిచారు. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కొనుగోళ్లు చేపట్టకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించడంతో ప్రభుత్వం స్పందించింది. పలుమార్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో ఫోన్‌లో మాట్లాడి రైతుల దుస్థితిని వివరించిన ఎమ్మెల్యే, వర్షాల కారణంగా రైతులు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన మంత్రి సోమవారం నుంచే కొనుగోళ్లు ప్రారంభించాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇప్పటికే మొక్కజొన్న, పొద్దు తిరుగుడు ధాన్యం విక్రయించిన రైతులకు త్వరగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### పదిలో అత్యుత్తమ ఫలితాలు

## సాధించిన విద్యార్థులకు పురస్కారాలు



**వికారాబాద్, మే 24(నినాదం) :** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వీరశైవ విద్యార్థులకు వికారాబాద్ వీరశైవ యువదళ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభ పురస్కారాలు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ పట్టణంలోని ముద్దమల్లప్ప తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షులు డాక్టర్ ముద్ద భక్తవత్సలం, ప్రముఖ అర్చకులు మఠం శివకుమార్, శ్రీ జగజ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ సొసైటీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, వీరశైవ సమాజం మాజీ అధ్యక్షులు విజయ్ అప్ప, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్యూ న్యూస్ ప్రతినిధి జాక వెంకటేష్, ప్రముఖ వ్యాపారవేత్త గొల్లెన్ అమర్నాథ్ లతోపాటు వికారాబాద్ వీరశైవ సమాజం అధ్యక్షులు వీరేశం తమ కార్యవర్గ సభ్యులతో కలిసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ - విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ఏర్పాటుచేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వీరశైవ యువదళ్ అధ్యక్షులు కోటిలింగం, కార్యవర్గ సభ్యులు సుధీర్ పటేల్, భాను చందర్, వసంత్, శివానందం, గుండుమల్ల కిషోర్, హరీష్, కార్తీక్, సంతోష్, తదితరులను వీరశైవ సమాజం పెద్దలు, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

## తెలంగాణ కోసం.. గొంగడి, గజ్జెలు కట్టుకున్న కళాకారులకు ఉపాధి చూపండి

**కళ కల కోసం కాదు.. ప్రజల కోసం**

**జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి వెంకటాచారి**



**జవహర్ నగర్, మే 24 (నినాదం) :** ప్రత్యేక తెలంగాణ కోసం గజ్జెలు, గొంగడి కట్టుకున్న కళాకారులకు ఉపాధి చూపించాలని... కళ కల కోసం కాదని ఆ కల ప్రజల కోసమేనని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి వెంకటాచారి పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బాలాజీ నగర్ లో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి వెంకటాచారి మాట్లాడుతూ ఈనెల 25, 26వ తేదీలలో జరిగే తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం వరకు ప్రత్యేక తెలంగాణ పోరాటంలో పాల్గొని అనేక ఆట పాటల ద్వారా మాటల ద్వారా తమ గళాలను వినిపించి నిత్యం ప్రజా సమస్యల కోసం పాటలు వినిపించే తెలంగాణ ప్రజానాట్యమండలి మహాసభలు హైదరాబాదులో నిర్వహిస్తున్నామని తెలిపారు. కల కల కోసం కాదని ఆ కల ప్రజల కోసమేనని వృత్తి కళాకారులకు అండగా తెలంగాణ కోసం గోసి గొంగడి కట్టుకొని పూర్వ ఉద్యమంలో తిరుగుతూ పల్లెవాడ పట్నం అనకుండా తెలంగాణలో ప్రతి పల్లె పట్నం ఏకమై తెలంగాణ వానిని తమ బానినీ వినిపించిన ప్రజానాట్యమండలి కళాకారుల కృషి ఎన్నదగినదని తెలిపారు. అనేక పోరాటాల్లో ముందుండి నడిపించిన ప్రజానాట్యమండలి సేవలు స్లాగనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, ఏఐటీసీ మండల అధ్యక్షులు ఎల్లయ్య, ఎంఆర్పిఎస్ నాయకులు వెంకటేశం, ప్రజానాట్యమండలి కళాకారులు అనిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్..

### విజేతలకు బహుమతి అందజేసిన టీజిఐఐసి చైర్ పర్సన్




**సంగారెడ్డి బ్యూరో, మే24 (నినాదం) :** సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్-సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్--11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

**క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి**

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.

**ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లు**

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు,

## రైతాంగాన్ని నట్టేట ముంచిన దగాకోరు కాంగ్రెస్ సర్కార్

**కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలు కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా?**

**జిల్లాలోని జిన్నారం డీసీఎంఎస్ వద్ద కొనుగోలు కేంద్రం పరిశీలన**

**వారంలోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**ఎమ్మెల్సీచిన్న మైల్ అంజిరెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి, మే24(నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడిచినా రైతాంగానికి చేసింది శూన్యమని, నమ్మి ఓటేసిన రైతులను ఈ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా జిన్నారంలోని డీసీఎంఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా పౌర సరఫరా అధికారి జయశ్రీ తో ఫోన్ లో మాట్లాడారు. రైస్ మిల్లర్ల లోడింగ్, అన్లోడింగ్ సమస్యలపై ఆరా తీశారు. మిల్లర్ల మిల్లింగ్ కెపాసిటీ ఎంత? అందులో పారా బాయిల్డ్ రైస్, రైస్ మిల్లింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ చొరవతో స్పందించిన అధికారులు.. ఈ రోజు నుంచి రోజుకు నాలుగు లారీల చొప్పున పంపించి, వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే విడతలో సంపూర్ణ రుణమాఫీ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తూ రైతులను అప్పులపాలు చేసిందన్నారు. ' పెట్టుబడి సాయం 'రైతు భరోసా' ఊసే లేదు. చివరికి అడిగినంత 'యూరియా' కూడా సకాలంలో సరఫరా చేయలేని చేతగాని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే నాథుడే లేడు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వారాల తరబడి కళ్లాల పైనే మొలకెత్తుతోంది. అకాల వర్షాలకు వడ్లు తడిసి ముద్దవుతుంటే, అన్నదాతల కన్నీళ్లు తుడిచేందుకు ప్రభుత్వ యంత్రాంగానికి తీరిక లేదు. తేమ శాతం నెపంతో క్వింటాకు 3 నుండి 5 కిలోల వరకు 'తరుగు' పేరిట మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తున్నారు. నాణ్యత తగ్గిందనే సాకుతో కనీస మద్దతు ధర కంటే తక్కువకే కొంటూ రైతుల శ్రమను దోచుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోంది. కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్ల కోసం రైతులు రోజుల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సి వస్తోంది. రాత్రింబవళ్లు చలికి, ఎండకు ఎండి, పాము కాట్లకు భయపడుతూ ధాన్యం కుప్పల వద్దే కాపలా కాయాల్సిన దుస్థితి వచ్చింది. కనీసం ధాన్యం నింపడానికి సరిపడా గన్నీ బ్యాగులు సరఫరా చేయలేకపోయారు. లారీల కొరత వల్ల రవాణా నిలిచిపోయి కొనుగోలు కేంద్రాలన్నీ గుట్టలుగా మారాయి. పంట అమ్మి వారాలు, నెలలు గడుస్తున్నా రైతు ధాన్యం డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం లేదు. చేతిలో పైసల్లేక తదుపరి పంటకు పెట్టుబడి పెట్టలేక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక రైతులు మానసిక వేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని, దళారులు తక్కువ ధరలకే పంటను కొంటున్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మిల్లర్లు, దళారులతో కుమ్మక్కై చేస్తున్న కృత్రిమ ఆలస్యమే అని స్పష్టమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మొద్దునిద్ర వీడి, యుద్ధప్రాతిపదికన ప్రతీ గింజా కొనుగోలు చేయాలి. తరుగు పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టాలి. తడిసిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పించి 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ధర్నా చేస్తాం ' అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

## జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, మే 24(నినాదం) :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో కలిసి కేకు కట్ చేసి పంపిణీ చేసి, పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్, నాయకులు కర్నాటి కొండల్ రెడ్డి, ఖాదర్ ఖాద్రి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ అలీమ్, ఉప సర్పంచ్ సురేష్, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, కరీం, కృష్ణ నాయక్, రహీం, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, మల్లేష్, రఫీ, కొండల్ రెడ్డి, ఇస్లావత్ దోలి, లక్ష్మి, కమిలి, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మూతికి నల్లగుడ్డలతో విఓఏల నిరసన



**కొడంగల్, మే 24(నినాదం) :** మూతికి నల్లగుడ్డలు కట్టుకుని విఓఏ లు నిరసన తెలిపారు. రోజుకో విధానం తో నిరసన కొనసాగిస్తున్నారు. ఆదివారం విఓఏ ల నిరసన ఏడో రోజుకు చేరింది. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరసన కొనసాగిస్తామని వారు అంటున్నారు. బొంరాస్ పేట్ మండల కేంద్రంలో కొనసాగిన నిరసనలో సూర్య నాయక్, రూప్లా నాయక్, సురేందర్ రెడ్డి, దేవమ్మ, రూప, నీలిమ, మంజుల అనిత చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం.. ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయడమే

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్





**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ ఎన్సీఎల్ సువేల సుకేతన్ విల్లాస్ లో లయన్స్ క్లబ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి, తలసేమియా బాధితులకు ఎంతగానో ఉపయోగపడే ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ బృందానికి అభినందనలు తెలిపారు. రక్తదానం చేయడం అంటే ఆపదలో ఉన్న మరో వ్యక్తికి ప్రాణదానం చేయడంతో సమానం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి అభినందిస్తూ ఎమ్మెల్యే ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రావు, ఉప్పల రమేష్, విశ్వనాధ రాజు, నరేందర్ రెడ్డి, మధు, లయన్స్ క్లబ్ కొంపల్లి లైవ్ స్పేసెస్ సభ్యులు చిల్లా రాము, పసుపులేటి కృష్ణమూర్తి, రాజేష్, విక్రమ్, హర హరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆదర్శంగా ఇంద్రేశం మున్సిపాలిటీ

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**





**పటాన్చెరు, మే 24(నినాదం) :** నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్ద కంజర్ల, చిన్న కంజర్ల, రామేశ్వరంబండ, ఐనోలు, ఇంద్రేశం, బచుగూడెం వార్డులలో 15 కోట్ల రూపాయల అంచనా చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను ఆదివారం ఉదయం స్థానిక మున్సిపల్ పాలకవర్గం తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ..ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని 5 మున్సిపాలిటీలలో ప్రజలు నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీలు, పార్కులు, రక్షిత మంచినీరు అందించడానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు..పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోల్ల హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, కౌన్సిలర్లు అంతిరెడ్డి,లావణ్య, పట్లోల లత రెడ్డి, పాశం ఊర్మిళ రెడ్డి, రమేష్, చిమల్దారి రమేష్, పట్లోల్ల అంజలి రెడ్డి, అంబిలి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సుమతి, సల్మాన్ ఖాన్, నసీమ బేగం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామచందర్, నర్సింలు, జంగారెడ్డి, బండి శంకర్, అనిల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి హరీష్ రావును

## కలిసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, మే24 (నినాదం) :** విదేశీ పర్యటనను దిగ్విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ కి చేరుకున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని ఆదివా రం ఉదయం పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల హరీష్ రావు గారి కుమా రుడు అర్చిష్మాన్ ప్రఖ్యాత కొలంబియా యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ గారు, జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ మాణిక్ రావు గారు సైతం కలుసుకున్నారు.

## చెక్‌పోస్టులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్

**వాహనాల తనిఖీ, బీట్, పెట్రోలింగ్ విధుల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదు : ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి బ్యూరో, మే 24 (నినాదం):** బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నిర్వహణను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, శనివారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుల్కల్, ఎంఎన్ఆర్, కవలంపేట్, ఇంద్రకరణ్, కొండాపూర్, మునిపల్లి చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. విధుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలు నిర్వహించే సమయంలో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించి, లైట్ బ్యాటన్‌లను వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా తప్పుడు వార్తలను ప్రచారం చేసినా, సోషల్ మీడియాలో అసత్య సందేశాలను ఫార్వర్డ్ చేసినా అలాంటి సంఘ విద్రోహ శక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో రికార్డులు సృష్టించిన ఎంఎల్‌ఆర్‌ఐటీ

**ప్లేస్మెంట్ లలో మేటి ఎంఎల్‌ఆర్‌ఐటీ...**

**2026 ప్లేస్ మెంట్ సీజన్‌లో అద్భుత మైన ఫలితాలు**



**మల్కాజిగిరి, మే 24( నినాదం) :** ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమలకు సరిపోయే నైపుణ్యాలు ఈరోజుల్లో ఇంజినీరింగ్ కాలేజీల విజయాన్ని నిర్ణయిస్తున్నాయి. ఈ విషయంలో ఎంఎల్‌ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఎల్‌ఆర్‌ఐటి) మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. 2026 ప్లేస్‌మెంట్ సీజన్‌లో అద్భుతమైన ఫలితాలతో తెలంగాణలో ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలలో ఒకటిగా నిలిచింది. ఈ సంవత్సరం 35కి పైగా ప్రముఖ కంపెనీల నుంచి 621కు పైగా ఉద్యోగ అవకాశాలు లభించాయి. 36కు పైగా మల్టీనేషనల్ కంపెనీలు ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనడం ద్వారా ఎంఎల్‌ఆర్‌ఐటీ విద్యార్థులపై ఉన్న నమ్మకం మరింత స్పష్టమైంది. అత్యధికంగా ఒక విద్యార్థికి ?51 లక్షల వార్షిక వేతన ప్యాకేజ్ లభించింది. ఎంఎల్‌ఆర్‌ఐటీ ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం చదువులకే పరిమితం కాకుండా విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెడుతుంది. టెక్నికల్ స్కిల్స్‌తో పాటు కమ్యూనికేషన్, ఆప్టిట్యూడ్ ట్రైనింగ్, కోడింగ్ ప్రాక్టీస్, మాక్ ఇంటర్వ్యూలు, రిజ్యూమ్ తయారీ, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేస్తోంది. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్‌టెక్, విర్టూసా, డెలాయిట్ వంటి ప్రముఖ సంస్థలు ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్నాయి. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఏఐఏ ఎంఎల్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, కన్సల్టింగ్, కోర్ ఇంజినీరింగ్, ఫిన్‌టెక్ వంటి రంగాల్లో అవకాశాలు పొందారు. 2005లో స్థాపించబడిన ఎంఎల్‌ఆర్‌ఐటీ, విద్యా ప్రతిభ మరియు ఆవిష్కరణలకు కేంద్రంగా ఎదిగింది. నాక్ 'ఏ' గ్రేడ్ పొందిన ఈ సంస్థ, ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో కూడా ప్రముఖ స్థానం సంపాదించింది. ఆధునిక ల్యాబ్స్, పరిశ్రమలకు అనుగుణమైన సిలబస్, రీసెర్చ్ వాతావరణం, ఇన్నోవేషన్ సెంటర్లు ఈ కాలేజీ ప్రత్యేకతలు. స్టార్టప్‌లు అంత్రప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు ఇంక్యుబేషన్ సపోర్ట్, స్టార్టప్ మెంటరింగ్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది. విద్యార్థులు ఇంటర్న్‌షిప్స్, లైవ్ ప్రాజెక్ట్స్, హ్యాకథాన్‌లు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రాక్టికల్ అనుభవం పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఆర్‌ఐటీ ఫౌండర్ సెక్రటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ విజయం పై మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు, ట్రైనింగ్ టీమ్‌లు, పరిశ్రమ భాగస్వాములు, తల్లిదండ్రుల కృషిని అభినందించారు. విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు. ఎంఎల్‌ఆర్‌ఐటీ పూర్వ విద్యార్థులు ఇప్పటికే అనేక మల్టీనేషనల్ కంపెనీలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థల్లో విజయవంతంగా పనిచేస్తున్నారని. పెరుగుతున్న ప్లేస్‌మెంట్ రికార్డులు, ప్రముఖ కంపెనీల విశ్వాసం భవిష్యత్‌కు అనుగుణమైన విద్యా విధానంతో ఎంఎల్‌ఆర్‌ఐటీ తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యలో ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తోందని తెలిపారు.



## అగ్నిప్రమాద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, మే 24 (నినాదం)**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఈతవనం, తాటి వనం పూర్తిగా దగ్ధమై గౌడ సోదరులు తీవ్రంగా నష్టపోయిన ఘటనపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే, జరిగిన నష్టంపై ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం కారణంగా జీవనాధారం కోల్పోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. బాధితులకు తక్షణ నష్టపరిహారం అందించాలంటూ జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అలాగే ఎక్సైజ్ సీఐ తో కూడా మాట్లాడి సంబంధిత శాఖల ద్వారా బాధిత కుటుంబాలకు వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి గౌడ సోదరులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నగంటి సంపత్ తో పాటు స్థానిక టిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



## ఘనంగా టిపిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు....

### కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టిన కాంగ్రెస్ నేతలు

**జమ్మికుంట, మే 24 (నినాదం)**

టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి అంచలంచలుగా ఎదిగి ఈరోజు దేశంలోనే అతిపెద్ద పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ తన సేవలను అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సరైన గుర్తింపు వస్తుందని అనడానికి నిదర్శనం ఇదే అని తెలిపారు. భవిష్యత్తులో మహేష్ కుమార్ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు పొంది రాష్ట్రానికి తన సేవలు అందించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సాయిని రవి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య జిల్లా కార్యదర్శి లింగంపల్లి లింగారావు పొనగంటి రవీందర్ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చంద రాజు ఒగ్గు రమేష్ పొన్నగంటి విష్ణు మాచర్ల రాజు బొంగోని వీరన్న పూరెల్ల రాకేష్ పాత ప్రసాద్ ఎండి సజ్జు చిన్నింటి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు, రైతులకు భరోసా

### వర్షాల మధ్య ధాన్యం భద్రతకు ప్రత్యేక చర్యలు

### మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న



**కరీంనగర్, మే24(నినాదం)**

కరీంనగర్ మార్కెట్ యార్డు గోదాంలో ధాన్యం అన్‌లోడ్ ప్రక్రియను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడి, ధాన్య బస్తాల భద్రతపై పలు సూచనలు చేశారు.మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా గోదాంలకు తరలించి భద్రపరుస్తున్నామని చెప్పారు.వర్షాల కారణంగా ధాన్యం తడవ కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, రైతులకు నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం నిల్వలు, రవాణాలో అంతరాయం లేకుండా గన్ని సంచులను కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంచుతున్నామని ఆకుల నరసన్న పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.



## అపర భద్రాద్రిలో ఘనంగా

# టీపీసీసీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

### రాములోరి ఆలయంలో ప్రత్యేక పూజలు ..

**జమ్మికుంట, మే 24 (నినాదం)**

టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా అపర భద్రాద్రి ఇల్లందకుంట దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక కాంగ్రెస్ నేతలు. మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా స్థానిక శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పార్టీ బలోపేతానికి, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ యువతకు ఆదర్శప్రాయ నాయకుడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న సేవలు విశేషమైనవి. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమన్వయంతో ముందుకు నడిపించే నాయకత్వం ఆయన సొంతం అని అన్నారు .తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, బీసీల సాధికారత సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్ కాంగ్రెస్ నాయకులు కనుమల్ల సంపత్ ఎక్కిటి సంజీవరెడ్డి సర్పం చులు కోరు కండ్ల శ్రీనివాస్ ఆరెల్లి రమేష్ బైరెడ్డి కొండల్ రెడ్డి జిల్లెల్ల సందీప్ రెడ్డి మర్రి వీరారెడ్డి సింగిరెడ్డి గోపాల్ రెడ్డి గైకోటి రాజు దంసాని తిరుపతి భోగం పృథ్వీరాజ్ ఆరే రమేష్ రెడ్డి గూడపు ఓదెలు మారపల్లి వేణు కొత్తూరు రాజేందర్ జక్కు కుమార్ మారేపల్లి వంశీ జలంధర్ రెడ్డి ధార నరేష్ బోయిన్ విష్ణు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీనియస్ ర్యాంకింగ్ చదరంగం పోటీలకు విశేష ఆదరణ

**కరీంనగర్, మే24(నినాదం)**

కరీంనగర్‌లోని శ్రీ చైతన్య యువజన సంఘం భగత్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన జీనియస్ ర్యాంకింగ్ చదరంగం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 125 మంది క్రీడాకారులు పాల్గొని తమ మేధస్సును ప్రదర్శించారు.ఈ పోటీలను చెన్నూరు (గ్రామీణ) సీఐ ఆర్. కృష్ణ, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్యతో కలిసి తొలి ఎత్తు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ చదరంగం పిల్లల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు.కంకటి కనకయ్య మాట్లాడుతూ, బాలల ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ర్యాంకింగ్ పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. లక్ష్మీనారాయణ సోలార్ సంస్థ సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్, లక్ష్మీనారాయణ సోలార్ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, కుమారస్వామి, యువజన సంఘ సభ్యులు పండుగ నాగరాజు, కంకటి సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, రాకేష్ పాల్గొన్నారు. ప్రధాన నిర్ణేత తరుణ్, అరుణ్‌తో పాటు నిర్ణేతలు అభిరామ్, నితిన్, రేవిక్, స్వాతి, ప్రభుదేవ, వరుణ్, విశాల్, అజయ్ తదితరులు హాజరయ్యారు. క్రీడాకారుల, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘బాబా’ వ్యవహారం కలకలం

- విలేకరికి బెదిరింపులు..
- ఫోన్ కాల్స్, సోషల్ మీడియా పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు
- స్పందన లేకపోవడంపై జర్నలిస్టు వర్గాల్లో ఆందోళన



**మెట్‌పల్లి, మే 24 (నినాదం)**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి “బాబా” పేరుతో నిర్వహిస్తున్న కార్యకలాపాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. సమస్యలు పరిష్కరిస్తానంటూ ప్రజలను నమ్మబలికి డబ్బులు తీసుకుంటున్నాడనే ఆరోపణలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. ఇటీవల ఈ వ్యవహారంపై వరుస కథనాలు ప్రచురిస్తున్న ఓ స్థానిక విలేకరి తనకు బెదిరింపులువస్తున్నాయంటూ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. వీడీసీ సభ్యుల పేరుతో కొందరు ఫోన్ కాల్స్ చేస్తూ హెచ్చరికలు చేస్తున్నారని, సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారం జరుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన కొన్ని ఆధారాలను కూడా పోలీసులకు అందజేసినట్లు సమాచారం. అయితే ఫిర్యాదు చేసిన తర్వాత కూడా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంతో జర్నలిస్టు వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విలేకరుల భద్రత విషయంలో పోలీసులు వెంటనే స్పందించాలని కోరుతున్నాయి, ఇదిలా ఉండగా, సోషల్ మీడియాలో ఈ వ్యవహారంపై విస్తృత చర్చ కొనసాగు తోంది. నిజాలు వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న మీడియా ప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం చేయడం సరైంది కాదని స్థానిక జర్నలిస్టు సంఘాలు పేర్కొంటున్నాయి. మీడియాపై ఒత్తిళ్లు తీసుకురావడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడుతు న్నాయి. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధి కారులు జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ప్రజలు కోరుతు న్నారు. బెదిరింపుల ఆరోపణలు, సోషల్ మీడియా ప్రచారం, ఆర్థిక లావాదేవీల అంశాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.కాగా, ఈ వ్యవహారంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల స్పందన లభించాల్సి ఉంది.

# చిన్ననాటి స్నేహితుడికి... అపన్న హస్తం

- మృతుడు సలీం కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక చేయూత
- కుటుంబానికి అండగా ఉంటామని స్నేహితుల హామీ



**జమ్మికుంట, మే 24 (నినాదం)**

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్న నేటి తరుణంలో తమతో పాటు చిన్ననాటి నుండి చదువుకున్న మిత్రుడు అకాల మృత్యువాత పడటంతో ఆ స్నేహితుని కుటుంబానికి అండగా ఉండాలని తలచిన మిత్రులు తమ వంతు ఆర్థిక సహాయం అందజేసి స్నేహానికి నిజమైన నిర్వచనం తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని గౌతమి హైస్కూల్లో 1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులలో ఒకరైన ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 10వ తరగతి మిత్రులు సలీం కుటుంబ సభ్యులను పరామర్శించి సహచర మిత్రులు అందరూ కలిసి ఒక లక్ష రూపాయలను సలీం కుటుంబ సభ్యులకు అందజేసి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. చిన్ననాటి మిత్రులు ఉపాధ్యాయులు అందరూ కలిసి 1,00500 రూపాయలను సలీం కూతురు పేరున ఒక సంవత్సరం పాటు డిపాజిట్ బాండ్ చేసి అకౌంట్ బుక్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్నతనంలో తమతోపాటు చదువుకొని అందరితో కలిసిమెలిసి సంతోషంగా ఉండే సలీం ప్రమాదవశాత్తు మృతి చెందడం తమను తీవ్రంగా కలిసి వేసిందని స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో తమ వంతు సహాయ సహకారాలు అందజేశామని భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉండి పెద్ద మనసు చాటుకున్న చిన్ననాటి మిత్రులను స్థానికులు అభినందించారు.

# 75 శాతం కొనుగోలు పూర్తి

- మరో పది రోజుల్లో ప్రక్రియ పూర్తి చేస్తాం
- కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్, మే24(నినాదం)**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇప్పటివరకు సుమారు 75 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన కొనుగోళ్లను వచ్చే పది రోజుల్లో పూర్తిచేయడానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిర్వహించిన దృశ్య సమీక్ష సమావేశం అనంతరం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు.జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా శాఖల సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 68 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయని తెలిపారు. మొత్తం 2,29,514 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, దాని విలువ రూ.544.74 కోట్లుగా ఉందన్నారు.

రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.407.21 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన చెల్లింపులు కూడా ఒకటి రెండు రోజుల్లో జమ అవుతాయని తెలిపారు.గత నాలుగు రోజుల్లోనే 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్న కలెక్టర్, కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తున్నామని చెప్పారు. వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మరో పది రోజుల కార్యాచరణలో భాగంగా రోజువారీ లక్ష్యాల ప్రకారం మిగిలిన కొనుగోళ్లు పూర్తి చేస్తామని, రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.

## అంతర్జాతీయ వైద్య కార్యక్రమాలకు

# వేదిక కరీంనగర్

- కరీంనగర్‌లో విజయవంతంగా ఆర్థోస్కోపీ వైద్య సదస్సు
- జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రత్యక్ష శస్త్రచికిత్సల ప్రదర్శన
- సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బంగారు స్వామి



**కరీంనగర్, మే24(నినాదం)**

కరీంనగర్ పట్టణం ఆధునిక ఆర్థోపెడిక్ ఆర్థోస్కోపిక్ “కీహోల్” శస్త్రచికిత్సల ప్రదర్శనకు వేదికైంది. ఇండియన్ ఆర్థోస్కోపిక్ సొసైటీ నిర్వహిస్తున్న “జాయింట్ ప్రిజర్వేషన్ ప్రోగ్రామ్”లో భాగంగా తెలంగాణ ఆర్థోస్కోపిక్ సొసైటీ, తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్, కరీంనగర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్య సదస్సు నిర్వహించారు. కరీంనగర్‌లోని ప్రముఖ వైద్య సంస్థ రేనే ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యక్ష శస్త్రచికిత్సలను హోటల్ త్రిధలో ఏర్పాటు చేసిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమం ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సీనియర్ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు, వైద్యులు, పీజీ విద్యార్థులు కలిపి సుమారు 300 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ సాయి వీర్ల, డాక్టర్ నితిన్ కుమార్ బెజ్జంకి, డాక్టర్ పూర్ణచంద్ర తేజస్వి, డాక్టర్ రమాకాంత్ రాజగోపాల్ కృష్ణన్, డాక్టర్ సుఖేష్ రావు ఆధునిక ఆర్థోస్కోపిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బంగారు స్వామి మాట్లాడుతూ, ఒకప్పుడు ఇలాంటి వైద్య సదస్సులు ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి మహానగరాలకు మాత్రమే పరిమితమయ్యేవని, ఇప్పుడు కరీంనగర్ వంటి జిల్లా కేంద్రాల్లో కూడా అంతర్జాతీయ స్థాయి వైద్య కార్యక్రమాలు నిర్వహించబడటం గర్వకారణమన్నారు.కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, తెలంగాణ ఆర్థోస్కోపిక్ సొసైటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ జై ప్రసాద్ పెద్ది, ఇండియన్ ఆర్థోస్కోపిక్ సొసైటీ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ శ్రీధర్ గంగవరపు తదితరులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ ప్రత్యక్ష శస్త్రచికిత్సల కార్యక్రమానికి సహకరించిన మత్తు వైద్య నిపుణులు డాక్టర్ మునీష్, డాక్టర్ కృష్ణారెడ్డి, ఆపరేషన్ థియేటర్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




## పంచాయతీ కార్యదర్శిపై

# సర్పంచ్ వీరంగం..?

- ఇల్లంతకుంట మండలంలో ఘటన..
- మండలంలో చర్చనీయాంశంగా మారిన సర్పంచ్ కార్యదర్శి గొడవ

**జమ్మికుంట, మే 24 (నినాదం)**

ప్రజలు తమకు న్యాయం చేస్తారని తమ సమస్యల పరిష్కరిస్తారని ఓట్లు వేసి గెలిపించిన ఒక ప్రజాప్రతినిధి మద్యం మత్తులో పంచాయతీ కార్యదర్శి పై దౌర్జన్యానికి పాల్పడిన ఘటన ఇల్లంత కుంట మండలంలో చోటుచేసుకుంది.? మండలంలోని ఒక గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న సమయంలో తనకు తెలవకుండా సిబ్బందికి జీతాలు ఎవరు ఇవ్వమన్నారని ఆ సర్పంచ్ ప్రభుత్వ ఉద్యోగి అయినా కార్యదర్శిపై చిందులు వేస్తూ పత్రిక భాషలో రాయని బూతులు తిడుతూ కార్యాలయంలోని ఫర్నిచర్ ని కూడా ధ్వంసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.? నిజాయితీగా తన విధులను నిర్వహిస్తున్న ఆ కార్యదర్శి పై సర్పంచ్ నానా బూతులు తిట్టడంతో ఆయన తీవ్ర ఆవేదనకు గురైనట్లు కొంతమంది గ్రామస్తులు తెలిపారు.? ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాల్సిన ఒక సర్పంచ్ తన బాధ్యతలను విస్మరించి నిజాయితీగా పని చేస్తున్న కార్యదర్శిపై అసభ్య పదజాలం తో దూషించిన పట్ల మండలంలోని మిగతా కార్యదర్శులు అతనిపై చర్య తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.?



## రావికంటి రాజయ్య చూపు సజీవం..

- నేత్రదానంతో మరో ఇద్దరు అందులకు చూపు...
- నేత్రదానంపై అపోహలు వద్దు సదాశాయ ఫౌండేషన్

**జమ్మికుంట, మే 24 (నినాదం)**



జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ కు చెందిన రావికంటి రాజయ్య ఆదివారం వృద్ధాప్యంతో మరణించారు. తాను మరణించిన తన కళ్ళు మరొకరికి చూపును అందించాలని రాజయ్య ఆశయాన్ని ఆయన కుమారులు రావికంటి నీల కంఠం రావికంటి వెంకన్న లు రాజయ్య నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ద్వారా ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారికి నేత్ర దానం చేశారు. ఈ సందర్భంగా సదాసయ్య ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి మాట్లాడుతూ, నేత్రదానంపై అపోహలు వద్దని మనం చనిపోయిన తర్వాత మన కళ్ళను దానం చేయడం వల్ల మరో ఇద్దరు అందులకు చూపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. నేత్రదానం చేయదలచిన వారు మృతి చెందిన వెంటనే తమకు సమాచారం అందిస్తే సదాశియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నికల్ సిబ్బంది మృతుడి కండ్లను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి పంపిస్తారని తెలిపారు. రావికంటి రాజయ్య మృతిచెందగా నేత్రదానంపై అవగాహనతో వారి కండ్లను దానం చేసిన వారి కుటుంబ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకన్న వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ నరేందర్ రావికంటి రాజయ్య కుటుంబ సభ్యులు శ్రీలత నీరజ తోపాటు చిటికేసి శివానందయ్య ముత్యాల జగదీశ్వర్ల శ్రీనివాస్ మంగళ రమేష్ సదాసి ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి భీష్మాచారి నూక రమేష్ రామకృష్ణారెడ్డి వాసు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మన్

- అనాధ శవానికి అంత్యక్రియలు..
- మండుతున్న ఎండలతో ప్రజలకు తీవ్ర అవస్థలు
- జాగ్రత్తలు పాటించాలి ప్రశాంత్ కుమార్..

**జమ్మికుంట, మే 24 (నినాదం)**

నాయకుడంటే నడిపించేవాడు కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడుతూ అన్న అంటే నేనున్నాను అంటూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు జమ్మికుంట పట్టణ ప్రధమ పౌరుడు ప్రశాంత్ కుమార్. ఒకవైపు తన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పట్టణ అభివృద్ధికి పాటుపడుతున్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కొన్ని సమయాల్లో తాను చైర్మన్ అన్న విషయాన్ని కూడా మర్చిపోయి మానవ దృక్పథంతో ఆయన చేస్తున్న సేవలు మరువలేనివి. ఆదివారం జమ్మికుంట పట్టణంలో కొండూరు కాంప్లెక్స్ కు వెళ్లే చిన్న దారిలో అనాథ వృద్ధుడు వడదెబ్బతో మృతి చెందారు. ఈ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ కు ఫోన్ చేసి సమాచారం అందించగా పెట్టిన స్పందించిన చైర్మన్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఆ వృద్ధుడు శవాన్ని పోలీసుల సహకారంతో ట్రాక్టర్ లో తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. అయిన వాళ్లే కాదనుకుంటున్న ఈ రోజుల్లో మనకు ఏ సంబంధం లేని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా అన్నీ తానే ఆ వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... ప్రశాంత్ కుమార్**

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల ఎండ దెబ్బ తాకి మృత్యువాత పడుతున్నారని వీలైనంతవరకు వృద్ధులు చిన్న పిల్లలు ఎండలో బయట తిరగకుండా ఉండాలని ఎవరైనా కనిపిస్తే వారికి కాస్త మంచినీళ్లు అందించి మానవత్వం చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపతి నరేష్ మున్సిపల్ జవాన్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**హుజురాబాద్, మే 24(నినాదం):**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని పాల్గొని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షులు, మహిళా మండల అధ్యక్షురాలు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నాయకులు మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి

## పెంపొందిస్తున్న స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్-2026

### ఫిజికల్ డైరెక్టర్ సైదా నాయక్



**మిర్యాలగూడ, మే 24(నినాదం):** విద్యార్థుల్లో శారీరక ధృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు జట్టు భావనను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో "స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ -- 2026" నిర్వహిస్తున్నామని. ప్రముఖ ఫిజికల్ డైరెక్టర్ వాడపల్లి సైదా నాయక్ , విక్రమ్ ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అన్నారు వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయించడం ఈ క్యాంప్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. క్యాంప్‌లో కబడ్డీ, ఖో-ఖో, రన్నింగ్, యోగా, వ్యాయామాలు, వాలీబాల్ తదితర క్రీడా కార్యక్రమాల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు అభినందిస్తూ, క్రీడల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మరింత వెలుగొందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు కనీస పెన్షన్ ఇవ్వాలి

### టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.రాజు



**అమరచింత, మే 24, (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఉన్న కార్మికులకు పూర్తిస్థాయిలో ఫలితాలు అందడం లేదని టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజు ఆరోపించారు. ఆదివారం అమరచింత లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కార్మికులందరికీ బిఓసి కార్డులు లేవు కార్డు తీసుకున్న కార్మికులు రెన్యువల్సు చేసుకోలేకపోతున్నారు. కార్డు ఉండి రెన్యువల్ అయినా కార్మికులకు క్లెయిమ్స్ సక్రమంగా అందడం లేదు ఏ రకంగా చూసిన నిరక్షరాసులైన భవన నిర్మాణ కార్మికులకు సులభతరంగా లబ్ధి దొరకడం లేదు దాంతో తీర్వమైన నష్టాలకు గురవుతున్నారు. 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికుడికి కార్డు ఉపయోగపడటం లేదు. భవన నిర్మాణ కార్మికుడిగా నెలకు 1 చొప్పున సంవత్సరానికి 12 రూపాయలు చెల్లిస్తున్న ఆ కార్మికుడికి పెన్షన్స్ సౌకర్యం లేదు ప్రభుత్వ వాగ్దానంలో భాగంగా సహజంగానే పెన్షన్లు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు కార్మికుడిగా నమోదు చేసుకున్నప్పటికీ పెన్షన్లు ప్రకటించడానికి ప్రభుత్వం వెనకాడుతున్నది. చలిలో వణుకుతూ, వానలో తడుస్తూ, ఎండలో ఎండుతూ, ఆరుగాలం కష్టపడి నిర్మాణాలు, ప్రాజెక్టులు, పెద్ద పెద్ద బిల్డింగులు చేస్తున్న జాతి నిర్మాణం కోసం కృషి చేస్తున్న పెన్షన్ ఇవ్వడం లేదు 60 సంవత్సరాల పైబడిన వారికి నెలకు 9000 పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నాం. మరియు ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్, సహజ మరణం, పథకాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 25 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లాలో ఉన్న భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రశాంతంగా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు





**హనుమకొండ మే 24 (నినాదం):** యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల నిర్వహణలో భాగంగా హనుమకొండలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలైన ప్రభుత్వ జూనియర్ కళాశాల , శ్రీ గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల, ములుగు రోడ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఎల్‌బీ కళాశాల, బాలసముద్రంలోని నేషనల్ హై స్కూల్ (ఎస్సార్ ఎడ్యుకేషన్) తదితర పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.

# అజాతశత్రువు వేం నరేందర్ రెడ్డి

### సన్మాన సభలో కొనియాడిన మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు నేతలు





**హనుమకొండ, మే24 (నినాదం):** హనుమకొండ హంటర్ రోడ్డులోని (డీ) కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేం నరేందర్ రెడ్డి ఆత్మీయ సన్మాన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలందరూ వేం నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి లేకుంటే జిల్లాకు సగం నిధులు కూడా వచ్చేవి కావని అన్నారు. గతంలో దుర్మార్గుల చేతిలో ఇరవై ఏళ్ల అభివృద్ధి వెనక్కు పోయిందని విమర్శించారు. అయితే రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా నుంచి కొత్త ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం, కరీంనగర్ వంటి పెద్ద నాయకులు ఉన్న జిల్లాల్లో కూడా సాధించని స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచారని, అదే తరహాలో వరంగల్ జిల్లాకు అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి భవిష్యత్తులో సముచిత గౌరవం, పదవులు కల్పించాలని సూచించిన ఆయన, తనకు ఎమ్మెల్యే టికెట్ రావడంలో వేం నరేందర్ రెడ్డి పాత్ర కీలకమని వెల్లడించారు. ఉమ్మడి జిల్లా నేతలందరం ఐక్యంగా ముందుకు సాగుతూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. "వేం అన్న కొందరివాడు కాదు... అందరివాడు" అంటూ ఆయనపై తన అనుబంధాన్ని వ్యక్తం చేశారు. అలాగే రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేసిన ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వానికి జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఓరుగల్లు అభివృద్ధిపై వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. ఎయిర్‌పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గ్రేటర్ వరంగల్ అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన సమయం కేటాయించి పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడంలో వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాను ఏకతాటిపై నడిపి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన సహకరిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.
ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వంలో నిర్ణయాలు తీసుకునే స్థాయిలో వేం నరేందర్ రెడ్డి ఉండటం ఓరుగల్లు అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశా ఆ భావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన కుమార్తె కడియం కావ్య రాజకీయ ప్రయాణానికి తొలి అడుగులు వేయించిన వ్యక్తి వేం నరేందర్ రెడ్డేనని చెప్పారు. ఎంపి సీటు రావడంలో, గెలుపులో ఆయన సహకారం కీలకమని వెల్లడించారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, మతాల పేరుతో అంబేద్కర్ ఆశయాలను అవమానిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశానికి, రాజ్యాంగానికి రక్షణ కల్పించగల నాయకుడు రాహుల్ గాంధీ మాత్రమేనని అన్నారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ సోషల్ మీడియాలో కాక్రోచ్ పార్టీ అనే పదం పుట్టగానే బీజేపీ భయపడిందని విమర్శించారు. వరంగల్‌ను సెకండ్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడంలో వేం నరేందర్ రెడ్డి తెరవెనుక కీలక సహకారం అందిస్తున్నారని తెలిపారు. తనకు రాజకీయ అవకాశం రావడంలో కూడా ఆయన పాత్ర ఎంతో ఉందని గుర్తుచేశారు. డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్ నగరాలను ఏకీకృత దృక్పథంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, అందుకు వేం నరేందర్ రెడ్డి సహకారం మరింత అవసరమని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మంచికి ఓపిక, తప్పు జరిగితే ఆగ్రహం చూపే స్వభావం వేం నరేందర్ రెడ్డిదని అన్నారు. సీఎం వద్దకు వెళ్లే ముందే చాలామంది వేం వద్దకు వెళ్లే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. 2004 నుంచి తనకు ఆయనతో పరిచయం ఉందని, తన రాజకీయ ఎదుగుదలలో సోదరునిలా సహకరించారని గుర్తుచేశారు. ఓరుగల్లు బిడ్డగా ఆయన ఢిల్లీ స్థాయిలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కాదని, బడుగు బలహీన వర్గాలందరి పార్టీ అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.21 వేల కోట్ల రుణమాఫీ అమలు చేసిందని, కేంద్ర సహకారం లేకపోయినా రైతు పంటలను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ఏడాదిలో 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇళ్లు ఇవ్వనున్నామని తెలిపారు. పనుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటే, అబద్ధపు ప్రచారాల్లో ప్రతిపక్షాలు ముందున్నాయని విమర్శించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అప్పట్లో చంద్రబాబు చాలా కఠినంగా వ్యవహరించేవారని, టీడీపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలతో మాట్లాడకుండా చూసేవారని గుర్తుచేశారు. కానీ వేం నరేందర్ రెడ్డి మాత్రం ఎప్పుడూ ఆప్యాయంగా మాట్లాడేవారని చెప్పారు. తమ ఇద్దరికీ ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయ ప్రత్యర్థి కావడంతో మరింత సాన్నిహిత్యం ఏర్పడిందని సరదాగా వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పరిపాలన విజయవంతం కావడంలో వేం నరేందర్ రెడ్డి సలహాలు కీలకమని తెలిపారు. వరంగల్ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. "వేం అన్న నోట్లో నాలిక లేనట్టే ఉంటారు కానీ సరైన సబ్జెక్ట్ దొరికితే అనర్గళంగా మాట్లాడతారనీ కొనియాడారు. రాజ్యసభలో కూడా అలాగే రాణించాలి" అంటూ ప్రశంసించారు.

రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొన్న కాంగ్రెస్ కార్యకర్తల పోరాట ఫలితంగానే పార్టీ అధికారంలోకివచ్చిందన్నారు. పార్టీలకు అతీతంగా అనేక ప్రాంతాల్లో తనను అభిమానించే ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడామని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా స్వేచ్ఛాయుత పాలన అందిస్తోందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ నిజమైన వేదిక అని, ఆ భావజాలానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం రూ.2200 కోట్లతో 11 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో జనగామ నియోజకవర్గానికీ విస్తరిస్తామని తెలిపారు. కింది స్థాయి కార్యకర్తల కృషివల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రాబోయే గ్రేటర్ వరంగల్ ఎన్నికలు కొత్త సవాల్ అని, దేశంలోనే జీడబ్ల్యూఎంసీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రాజకీయాల్లో ఎదుటివారి మాట వినే ఓపిక, సున్నితత్వం అవసరమని, అదే తన విజయానికి కారణమని పేర్కొన్నారు. రాజకీయాల్లో అవకాశాలు పొందిన పది శాతం మంది నేతలు మిగతా తొంభై శాతం కార్యకర్తలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

జూలై నెలలో మామునూర్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యేఅవకాశముందని, జూన్‌లో టెండర్లుపూర్తవుతాయని వెల్లడించారు. త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు టెండర్లు పిలుస్తామని, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంలో కొంత వెనుకబడ్డామని అంగీకరించారు. రాబోయే 25 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి తనకు దేవుడు ఇచ్చిన సోదరుడు, ప్రాణ స్నేహితుడని పేర్కొన్న వేం నరేందర్ రెడ్డి, గత ఏడు ఎనిమిదేళ్లలో ఆయన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని దగ్గరగా చూశానన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చే ప్రతి ఆదేశాన్ని నమ్మకంగా అమలు చేస్తానని స్పష్టం చేశారు.

## పేదవాడి ఇంటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**మిర్యాలగూడ మే 24(నినాదం):** దామరచర్ల మండలం నర్సాపురం గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి పేదలకు నిరుపేదల సొంతింటి కలను ప్రభుత్వం నిజం చేస్తున్నామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ లు అన్నారు. దామరచర్ల మండలం నర్సాపురం గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంతింటి కలను నెరవేర్చిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం, ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనందం చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అనునిత్యం మీకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, సర్పంచ్ బెజ్జం సాయి, గ్రామసర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు విజ్ డమ్ విద్యార్థిని



**నర్సంపేట, మే 24(నినాదం):** నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లో కూడా తమ ప్రతిభను కనబరుస్తున్నారు తాజాగా విజ్ డమ్ స్కూల్ కు చెందిన ఏ. చందన అనే విద్యార్థిని సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు జిల్లా బేస్ బాల్ కార్యదర్శి అర్జున్ తెలిపారు. ఈ విద్యార్థిని ఒరిస్సా రాష్ట్రం లోని భువనేశ్వర్ లో ఈనెల 24 నుండి 28వ తేదీ వరకు నిర్వహించే జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతికి చెందిన చందన అనే విద్యార్థిని జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అత్యున్నత ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొనడం గర్వకారణమని పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. గతంలో సైతం పారా అథ్లెటిక్స్ లో జాతీయ స్థాయి క్రీడల్లో ఈ పాఠశాల విద్యార్థి రాణించడం విశేషం. జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని, భవిష్యత్తులో పోలీస్ అధికారినిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించడం తన లక్ష్యమని కుమారి చందన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని, కోచ్ అన్వేష్‌ను పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, మధు, పృధ్వి అభినందించారు.

### కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం

# నిరంతరం పోరాడుతా..

### మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ, మే24, (నినాదం):** కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతానని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కార్మిక ఉద్యోగ చైతన్య మాసోత్సవాల్లో భాగంగా హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ కేంద్రంలోని లక్ష్మి ప్రెస్ స్ట్రెస్ కాంక్రీట్ వర్క్స్ కంపెనీ కార్మికులతో ఆదివారం వడ్డేపల్లిలోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ నూతన కార్మిక చట్టాలు కార్మికుల పొట్టను కొట్టి యాజమాన్యాలకు మేలు చేసే విధంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో కార్మికుల హక్కులను కాపాడడంలో కార్మికులు నిరంతరం చైతన్యం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటీవల ఎల్‌పీసీ కంపెనీ వారి కార్మికులను తొలగించిన నేపథ్యంలో కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంపెనీ స్థానిక ప్రతినిధులను పిలిపించి కార్మికులతో మాట్లాడించి సమస్యలను పరిష్కరించారు. కార్మికులు సైతం బాధ్యాతాయుతంగా పని చేస్తూ వారి హక్కులను సాధించుకోవాలని సూచించారు. యాంత్రీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరును కార్మికులు నిరంతరం పరిశీలిస్తూ జాగురుకతతో పని చేయాలని సూచించారు. కంపెనీలను విజయవంతం నడిపిస్తూ లాభాల్లో వాటాలు తీసుకుంటూ కార్మికులు లబ్ధి పొందాలని, ఉపాధి పెంపొందించేందుకు కంపెనీలకు కార్మికులు సహకరించాలని అన్నారు. కాగా దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్‌పై కంపెనీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి కార్మికులను తిరిగి తీసుకొనేందుకు అంగీకరించింది. కార్యక్రమంలో బీఆర్టీయూ బాధ్యులు నాయిని రవి, కార్మికులు బాషబోయిన తిరుపతి, రామణాచారి, భిక్షపతి, రాజయ్య, సురేందర్, ఆర్ తిరుపతి, రవీందర్, ఎండీ ఆజామ్, కుమారస్వామి, సుభాష్, రమేష్, కుమార్, కుద్బుద్దీన్, కమలాకర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు జోన్ల విభజన విధానాన్ని రద్దు చేయాలి

- టియుసిఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రసాద్



**అమరచింత, మే 24, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు జోన్ల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామపంచాయతీ వద్ద కార్మికుల తో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాల్లో తక్కువగా వచ్చే ప్రమాదం నేటి పరిస్థితుల కనుకూలంగా కార్మికులకు కనీస వేతనాలను పెంచాలని కోరారు. మున్సిపాలిటీ గ్రామపంచాయతీ కేజీబీవీ అసంఘటిత రంగ కార్మికులకు 26వేల వేతనం ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసంఘటిత రంగ కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు మూడు జోన్ల ద్వారా 11 లక్షల మంది కార్మికులకు వేతనాలు పెరుగుతున్నాయని ప్రకటించడంలో శాస్త్రీయత లేదని ఈ మూడు జోన్ల అమలును తక్షణమే రద్దు చేయాలని శాస్త్రీయ బద్ధంగా కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రంలో మున్సిపల్ వర్కర్లు గ్రామపంచాయతీ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు కేజీబీ వర్కర్లు ఇలా అసంఘటితనంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి మేము కార్మికులకు బాగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ఉన్న చట్టాలకే ఎగనాగం పెట్టి కార్మికులను భ్రమలలో ఉంచుతున్నారు నేడు ప్రకటించిన మూడు జోన్ల వేతనాల వల్ల వారికి గతం కంటే తక్కువ వేతనాలు వచ్చే ప్రమాదం ఉంది వేతనాల్లో కూడా వ్యత్యాసం ఉంది ఈ ప్రకటన వల్ల కార్మికులు ఆందోళన చెందుతున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ 2024లో అధికారానికి వచ్చిన తర్వాత 73 రకాల ఉపాధి రంగాలను కనీస వేతనాలు ఇవ్వాలని జారీ చేసింది పెంచుతున్నట్లు ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం తాజా నిర్ణయం వల్ల వేతనాలలో కోత తప్ప పెంపు లేదు ఫోన్ రెండు జూన్ 3 విభజన వల్ల కార్మికులకు లాభం కంటే నష్టం ఎక్కువగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 2021 జూన్ నెలలో ఐదు రంగాలకు నిర్దేశించిన వేతన సవరణను అమలు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో 1.27 కోట్ల అసంఘటిత కార్మికులకు రాజ్యాంగ బద్ధంగా సక్రమించిన హక్కులను కాపాడాలి 2021లో 5వ షెడ్యూల్ ప్రకారం 18 వేల వేతనం నిర్ణయించింది ఆ ప్రకారంగా ఈరోజు ఆ యొక్క కార్మికులకు 23 వేల వేతనం కావాలి అది కూడా అమలు కావడం లేదు 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీవోలు వీడే అమలు గురించి కూడా చెప్పలేదు. జీవో 11 జీవో 60 షెడ్యూల్లో ఎంప్లాయ్మెంట్ ప్రకారం కూడా దీనికి వర్తించవు ఇలాంటి ప్రకటనలు అశాస్త్రీయంగా ఉన్నాయి కాబట్టి శాస్త్రీయ బద్ధంగా కార్మికులకు వేతనాలు పెంచాలని ఈ రాష్ట్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ మున్సిపాలిటీ వర్కర్లకు వేతనాలు పెంచాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్





### వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### పిల్లల పెంపకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### సీఐ పవన్ కుమార్, ఎస్సై సతీష్

**డోర్నకల్ /మరిపెడ మే 24(నినాదం):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక స్పోర్ట్స్ వీక్ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారంగా మరిపెడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఎల్లంపేట క్రికెట్ జట్టుపై మరిపెడ బంగ్లా సన్ రైజ్ స్ట్రైకర్స్ జట్టు 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్ రైజ్ స్ట్రైకర్ జట్టు నిర్ణిత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది బ్యాటింగ్ లో శ్రీకాంత్ (46)రాజా (41) పరుగులు చేయడంతో సన్రైజర్స్ జట్టు భారీ స్కోర్ సాధించింది. అనంతరం లక్షచేదనలో ఎల్లంపేట జట్టును 72 పరుగులకే ఆల్ అవుట్ చేసింది. సన్ రైజ్ స్ట్రైకర్స్ బౌలర్లలో యుగేందర్ 4,నవీన్ 3 వికెట్లు,రాజా 2 నరేష్,1 వికెట్ తీసుకున్నారు. టోర్నమెంట్ విన్నర్(10000)సన్ రైజ్ స్ట్రైకర్ కి సీఐ పవన్ కుమార్ మరియు రన్నరప్ ఎల్లంపేటకి(5000) ఎస్సై సతీష్ బహుమతులను అందచేశారు. ఆర్కే వాకర్స్ సభ్యులు మొదటి బహుమతి విజేత సన్రైస్ క్రికెట్ క్లబ్ సభ్యులకు 1516/- రూపాయలు అందచేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో పిల్లలపై తల్లితండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, పిల్లలు ఎలాంటి చెడు స్నేహాలు చేయకుండా, వారిని మంచి మార్గంలో నడిపే విధంగా తల్లితండ్రులే ముందు ఉండాలన్నారు. పిల్లల రోజువారి నడవడకని గమనిస్తూ ఉండాలన్నారు. తల్లితండ్రులు పడుతున్న కష్టాలని పిల్లలకు వివరించినప్పుడే వారి విలువలు తెలుస్తాయన్నారు. మద్యం సేవించి ఓవర్ కాన్ఫిడెన్స్ తో వాహనాలు నడిపినప్పుడు ప్రమాదాలకు గురి అవుతామని,మంచి మార్గంలో ప్రయాణించిన వాహనదారులు కూడా మనమే ఇబ్బంది కలిగించిన వాళ్ళం అవుతామన్నారు. కావున తాగిన సమయంలో వాహనాన్ని నడప వద్దన్నారు. ఓ కుటుంబ పెద్ద అకాల మరణం చెందితే ఆ కుటుంబం రోడ్డున పాలవుతుందని, దాంతో పాటుగా పిల్లలు అనాధలవుతారన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలను నడపాలన్నారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వాకర్ అసోసియేషన్ సభ్యులు రవికుమార్,సుధాకర్ రెడ్డి,లక్ష్మణ్,సాయికిరణ్,ఉపేందర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ, మే 24(నినాదం):** మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత, మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలో కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, మహేష్ కుమార్ గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆయన నిబద్ధత, నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయన్నారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రభుత్వంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. భగవంతుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన కోరారు.



ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ధర్మపురి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందుకు సాగుతున్నారు. గ్రామీణాభివృద్ధి నుంచి విద్య, వైద్యం, రైతు సంక్షేమం నుంచి మహిళా సాధికారత వరకు ప్రతి రంగంలో ప్రత్యేక చొరవ తీసుకుంటూ ప్రజలకు చేరువవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

- ధర్మపురి,మే 24 (నినాదం)

# అడ్లూరి..

సంక్షేమమే లక్ష్యంగా...
ప్రజాపాలనే అజెండాగా...
నినాదం అంత:కరణశుద్ధి
యుద్ధంలా అభివృద్ధి

# దశమారుతున్న ధర్మపురి

**రూ.95 కోట్లతో గ్రామాల అభివృద్ధి**

ఎంజిఎన్ఆర్ఇజిఎస్,ఎస్ డిఎఫ్,సిఆర్ పి,డిఎంఎఫ్ టి,ఎస్ డిఆర్ ఎఫ్ తదితర నిధుల ద్వారా సుమారు రూ.95 కోట్ల 85 లక్షల అభివృద్ధి పనులను మంత్రి మంజూరు చేయించారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

**చెరువులకు పునర్జీవం...**

వ్యవసాయానికి ఊతమివ్వాలనే లక్ష్యంతో చెరువుల అభివృద్ధికి రూ.18 కోట్ల నిధులను మంజూరు చేయించి సాగునీటి వసతులను మెరుగుపరిచారు.

**రైతు బాంధవుడికి బాసటగా..**

గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాయిల్ టెస్టింగ్ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించి రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నారు. రైతు భరోసా పథకం కింద వేలాది రైతులకు కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించారు.

**మహిళా సంఘాలకు ఆర్థిక బలం..**

మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ సబ్సిడీ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించారు. ఉచిత కుట్టు మిషన్లు, ఆర్థిక సాయం ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు.

**పేదలకు వైద్య భరోసా...**

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ముందంజలో నిలిపారు. వేలాది లబ్ధిదారులకు కోట్ల రూపాయల వైద్య సహాయాన్ని అందించి పేద కుటుంబాలకు అండగా నిలిచారు.

**విద్యకు పెద్దపీట..**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, విద్యార్థులకు మెరుగైన సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టారు.

**మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం..**

మైనార్టీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ భవనాల నిర్మాణం, ఆర్థిక సాయం, ఉపాధి అవకాశాల కల్పనలో చురుకుగా వ్యవహరిస్తున్నారు.

**రహదారుల విస్తరణతో కొత్త రూపు..**

ధర్మపురి నియోజకవర్గంలో ప్రధాన రహదారుల విస్తరణ, కొత్త రోడ్ల నిర్మాణం, గ్రామీణ రహదారుల అభివృద్ధితో రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయి.

**ఉపాధి హామీ పనుల్లో రికార్డు...**

ఉపాధి హామీ పథకం ద్వారా వేలాది కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల నిర్మాణానికి ఊతమిచ్చారు.

**ప్రజల మధ్యే మంత్రి...**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామాల్లో పర్యటిస్తూ నేరుగా ప్రజలతో మమేకమవుతున్నారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నారు.



గోదావరి పుష్కరాల సందర్భంగా ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలిస్తూ..



32 గదుల నృసింహ సదన్ అభివృద్ధి పనుల పరిశీలన



దేవస్థాన అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష సందర్భంగా...



అధినేతనుండి ఆశీస్సులు తీసుకుంటూ..



దివ్యాంగులకు ధీమానిస్తూ...



కొత్త విద్యుత్తు లైన్ వేసి దశాబ్దాలుగా తీరని 33 కేవీ విద్యుత్తు లైన్ల సమస్య పరిష్కరించి..



ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సాధికారత దిశగా స్వశక్తి సంఘాలకు ఆర్టీసీ బస్సు కేటాయింపు..



రైతు సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తూ..

NINADAM CINEMA

## పెద్ది విజయంపైనే రామ్‌చరణ్ ఆశలు

### బుచ్చిబాబు దర్శకత్వానికి కూడా సవాలే


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.... ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. అయితే ఆ తరువాత వచ్చిన సినిమాలు మాత్రం ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోయాయి. దీంతో ఇప్పుడు చరణ్ కెరీర్‌లో రాబోయే రెండు ప్రాజెక్టులు అత్యంత కీలకంగా మారాయి. ఆచార్యలో కీలక పాత్ర పోషించినప్పటికీ ఆ చిత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అనంతరం భారీ అంచనాల మధ్య విడుదలైన గేమ్ ఛేంజర్ కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. స్టార్ దర్శకుడు, భారీ బడ్జెట్, భారీ తారాగణం ఉన్నప్పటికీ సినిమా ప్రేక్షకుల అంచనాలను పూర్తిగా అందుకోలేకపోయింది. దీంతో ఇప్పుడు అభిమానుల ఆశలన్నీ చరణ్ తదుపరి చిత్రం 'పెద్ది'పై నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.



## ఏఐతో నకిలీ బికినీ ఫొటోలు

### నెట్టింట వైరల్ కావడంపై నటి రుక్మిణీ ఆగ్రహం

'సప్త సాగరాలు దాటి' సినిమాతో తెలుగు ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన కొన్ని బికినీ ఫోటోషఉట్ క్లిప్స్ సోషల్ మీడియాలో విపరీతంగా కనిపించడంపై న టి రుక్మిణీ వసంత్ ఆగ్రహం చెందారు. గ్రీన్ కలర్ బికినీ ధరించి ఆమె స్విమ్మింగ్ పూల్‌లోకి దిగుతున్నట్లు ఉన్న ఈ విజువల్స్ నెటిజన్లను ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేశాయి. చుట్టూ కెమెరాలు, టెక్నీషియన్లు ఉండటంతో ఇది ఏదైనా అధికారిక షఉట్ అయ్యి ఉంటుందని కొందరు భావించగా, మరికొందరు మాత్రం ఇది ఏఐ డీప్‌ఫేక అయ్యి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తంచేశారు. అయితే ఈ వివాదంపై తాజాగా నటి రుక్మిణి వసంత్ అధికారికంగా స్పందిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇంటర్నెట్‌లో తన పేరిట సర్క్యులేట్ అవుతున్న బికినీ చిత్రాలన్నీ పూర్తిగా ఏఐ ద్వారా సృష్టించిన నకిలీ ఫోటోలని ఆమె స్పష్టం చేశారు. ఆ చిత్రాలు పూర్తిగా తప్పుడు సమాచారంతో, కల్పితంగా సృష్టించబడినవని ఆమె పేర్కొన్నారు. బాధ్యతా రాహిత్యంగా ఇతరుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ ఇటువంటి మార్ఫింగ్ కంటెంట్‌ను తయారు చేయడం మరియు వాటిని వైరల్ చేయడం తీవ్రమైన నేరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని తన టీమ్ చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, ఈ ఫోటోలను సృష్టించిన వారిపై, అలాగే వీటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రచారం కల్పిస్తున్న వారిపై సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నట్లు రుక్మిణి వెల్లడించారు. నెటిజన్లు ఎవరూ కూడా ఇటువంటి నకిలీ కంటెంట్‌ను ఇతరులకు షేర్ చేయవద్దని, వాటిని ప్రోత్సహించవద్దని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.








## నాగార్జునకు మే 23 స్పెషల్

### తొలి చిత్రం విక్రమ్ విడుదలై 23 ఏళ్లు

తన జీవితంలో 'మే 23' ఎప్పటికీ ప్రత్యేకమేనని అగ్ర కథానాయకుడు నాగార్జున అన్నారు. అందులోనూ ఈ ఏడాది మరీ స్పెషల్ అని తెలిపారు. తన మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలై నేటికి 40 ఏళ్లు అయిన సందర్భంగా ఆయన పోస్ట్ పెట్టారు. తనను ఆదరిస్తున్న అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. అందరికీ ధన్యవాదాలు. మే 23.. నేను ఎప్పటికీ మర్చిపోలేని రోజు.. మా నాన్న చివరి చిత్రం (మనం) 2014లో ఈరోజే విడుదలైంది. నాన్నతో పాటు నాగ చైతన్య, అఖిల్‌లతో నటించే అవకాశం ఆ సినిమాతోనే దక్కింది. ఇక 40 ఏళ్ల క్రితం ఇదే రోజు నా మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలైంది. మిమ్మల్ని అలరించడం కోసం, మీ ప్రేమాభిమానాలు పొందడం కోసం నేను ఇండస్ట్రీకి వచ్చాను. 'విక్రమ్' నాకు ఎంతోమంది అభిమానులను దగ్గర చేసింది. ఇన్నేళ్లుగా నాకు అండగా నిలిచిన అభిమానులందరికీ నా కృతజ్ఞతలు. భవిష్యత్తులో మరిన్ని మే 23లను ఇలానే సెలబ్రేట్ చేసుకోవాలని కోరుకుంటున్నా' అని నాగార్జున తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నాగార్జున హీరోగా మధుసూధనరావు తెరకెక్కించిన చిత్రం 'విక్రమ్' 1986 మే 23న విడుదలై విజయాన్ని అందుకుంది. 1983లో బాలీవుడ్‌లో విడుదలైన 'హీరో' సినిమాకు రీమేకగారూపొందింది. ప్రస్తుతం కింగ్ తన 100వ సినిమాతో బిజీగా ఉన్నారు. తమిళ దర్శకుడు రా.కార్తీక తెరకెక్కిస్తున్నారు. 'కింగ్ 100'అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉంది. నాగార్జున ఇందులో పలు రకాల గెటప్పుల్లో కనిపిస్తారని, ఆయన పేరు చెప్పగానే శివ, రక్షకుడుతోపాటు, 'కూలీ'లో పోషించిన సైమన్ లాంటి స్టైలిష్ పాత్రలు గుర్తొస్తాయని, వాటన్నిటినీ గుర్తుచేసేలా 'కింగ్ 100' ఉంటుందని దర్శకుడు ఇటీవల తెలిపారు.



## లెనిన్ టీజర్ విడుదల

అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'లెనిన్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. యువ దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే సినిమా అనౌన్స్‌మెంట్‌తో మంచి అంచనాలు ఏర్పడగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది.ఈ సినిమా జూన్ 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. మరోవైపు అక్కినేని నాగార్జున సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంగా, 'లెనిన్' టీజర్‌ను విడుదల చేయడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. విడుదలైన టీజర్‌లో అఖిల్ స్టైలిష్ లుకతోపాటు మాస్ ఎలిమెంట్స్ కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన చెప్పిన డైలాగులు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మనోడు వస్తున్నాడు నేను తప్పిపోయి రాలేదు.. మీ అందరినీ వెతుక్కుంటూ వచ్చా అంటూ అఖిల్ చెప్పిన డైలాగులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఈ డైలాగుల్లో కనిపించిన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక టీజర్ విడుదలపై నాగార్జున కూడా స్పందించారు. తనకు ఈ టీజర్ ఒక సర్‌ప్రైజ్‌లా అనిపించిందని ఆయన పేర్కొన్నారు. టీజర్ మొత్తం ఎంతో హాయిగా, ఆకట్టుకునేలా అనిపించిందని అభిప్రాయపడ్డారు. మంచి కమ్‌బ్యాక కోసం ఎదురుచూస్తున్న ఆయనకు 'లెనిన్' మంచి మైలురాయిగా మారుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ చూస్తుంటే సినిమాలో యాక్షన్, భావోద్వేగాలు, మాస్ అంశాలు సమపాళ్లలో ఉండబోతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి.

## 200 కోట్లు రాబట్టిన కరుప్పు



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, స్టార్ హీరోయిన్ త్రిష జంటగా నటించిన తాజా చిత్రం 'కరుప్పు' తెలుగులో 'వీరభద్రుడు' బాక్సాఫీస్ వద్ద విజయపరంపర కొనసాగిస్తోంది. విడుదలైన కొద్ది రోజులకే ఈ సినిమా భారీ వసూళ్లు నమోదు చేస్తూ కొత్త రికార్డులను సృష్టిస్తోంది. ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందనతో ఈ చిత్రం తమిళ చిత్ర పరిశ్రమలో హాట్ టాపికగామారింది. విడుదలైన వారం రోజుల్లోనే 'కరుప్పు' ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. ముఖ్యంగా తమిళనాడులో ఈ సినిమా సాధించిన వసూళ్లు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రత్యేక చర్చకు కారణమయ్యాయి.గత తొమ్మిది నెలలుగా తమిళనాడులో ఏ సినిమా అందుకోలేని అరుదైన ఘనతను 'కరుప్పు' సాధించింది. కేవలం తమిళనాడు రాష్ట్రంలోనే రూ.100 కోట్ల మార్క్‌ను దాటిన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రాన్ని పంపిణీ చేసిన డిస్ట్రిబ్యూషన్ వర్గాలు కూడా ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కలెక్షన్లలో ప్రధానంగా తమిళ వెర్షన్ నుంచే అధిక ఆదాయం వచ్చినప్పటికీ, తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదలైన సినిమా కూడా మంచి ఆదరణ పొందుతోంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787